VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
: 91(40) 27628194, 27674097
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
RNI : TELTEL/2021/80267
సంపుటి: 5 సంచిక: 208, పేజీలు - 08
ఆదివారం, జనవరి 11, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## రెండు తెలుగు రాష్ట్రాలు నీటి కోసం గొడవ పడొద్దు

**- మీడియాతో సీఎం చంద్రబాబు చిట్ చాట్**



అమరావతి (ప్రశ్న న్యూస్) మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు నాగరికత గురించి తెలిస్తే నదుల గురించి ఇలా దుష్ప్రచారం చేయరని, అసలు సింధు నాగరికత ఎలా ఏర్పడిందో తెలుసుకుంటే మంచిదని ముఖ్యమంత్రి చంద్రబాబు హితవు పలికారు. ప్రపంచ ప్రఖ్యాత నగరాలైన దేశ రాజధాని ఢిల్లీ, లండన్ వంటివన్నీ నదీ తీరాల వెంబడే అభివృద్ధి చెందాయన్న విషయాన్ని

2లో..

# పల్లె బాట పట్టిన పట్టణం

**- సంక్రాంతికి వెళ్లే జనంతో రోడ్లు జామ్ - రైల్వేలు, బస్‌లు, ప్రైవేటు వాహనాలు కిటకిట**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలుగు వారికి పెద్ద పండగ సంక్రాంతి. ఎంత దూరంలో ఉన్నాసరే సంక్రాంతికి ఊరు వెళ్లాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉంటుంది. అందుకే సొంతూళ్లకు బయల్దేరే వారితో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రోడ్లు జామ్ అయ్యాయి. బతుకుదెరువు కోసం వచ్చి వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఏదో వాహనం పట్టుకొని ఊరికి వెళ్దామని బయల్దేరడంతో ఆర్టీసీ బస్‌లు, ట్రైన్స్, ప్రైవేటు వాహనాలు అన్నీ కూడా కిటకిటలాడుతున్నాయి. ఇలా పట్టణాల నుంచి పల్లెలకు వెళ్తున్న జనంతో రోడ్లు కిక్కిరిసి పోగా, రైల్వేస్టేషన్లు, బస్టాండ్, విమానాశ్రయాలు కూడా రద్దీగా మారాయి. ఏటా కనిపించిన దృశ్యాలే సీన్లే రిపీట్ అయ్యాయి. తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో వాహనాలు బారులు తీరాయి. సంక్రాంతికి వెళ్లే వాహనాలతో టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్లు కొద్ది



వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నా రద్దీని నియంత్రించడం అధికారుల వల్ల కాలేదు. టోల్ ప్లాజాల వద్దే

2లో..

# బీజేపీ ఓట్లకే గండీ.?

- ఓటర్ల జాబితా ప్రక్షాళన చేపట్టిన ఎన్నికల కమిషన్
- ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో 2.9 కోట్ల ఓట్ల తొలగింపు
- తమ ఓటు బ్యాంకు గల్లంతైనట్లు బీజేపీ ఆందోళన



**లక్నో (ప్రశ్న న్యూస్)** ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల సంఘం జనవరి 6న ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ తర్వాత ముసాయిదాను విడుదల చేసింది. ఈ ప్రక్రియలో దాదాపు 3 కోట్ల ఓటర్లను తొలగించారు. గతంలో154.4 మిలియన్ల ఉండగా ముసాయిదా జాబితాలో సుమారు 125.5 మిలియన్ల ఓటర్ల పేర్లు ఉన్నాయి, 2.9 కోట్ల పేర్లను తొలగించినట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారి నవదీప్ రిన్వా తెలిపారు.

2లో..

# వ్యవసాయానికి ఆటంకం లేకుండా ఉపాధి

- ఉపాధి హామీ స్థానంలో వచ్చిన 'జీ రామ్ జీ' పథకంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఉపాధి కల్పనతో పాటు గ్రామాల్లో ఆస్తుల సృష్టి లక్ష్యంగా అమలుకు ఆదేశం
- కూటమి భాగస్వాములైన బీజేపీ, జనసేన నేతలతో సీఎం భేటీ
- స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలకు అనుగుణంగా పథకం అమలుకు ప్రణాళిక

**అమరావతి (ప్రశ్న న్యూస్)** పేదలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో ఆస్తులను సృష్టించేలా వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం గత డిసెంబర్ నెలలో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం స్థానంలో తెచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్(గ్రామీణ్)- వీబీ జీ రామ్ జీ పథకంపై ప్రజలకు, లబ్దిదారులకు వివరించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ఈ మేరకు శనివారం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్, జనసేన తరపున మంత్రి కందుల దుర్గేష్ భేటీ అయ్యారు. ఈ భేటీలో జీ రామ్ జీ పథకం అమలు పైనా ఈ పథకం ద్వారా రాష్ట్రానికి పేదలకు ఎలాంటి మేలు జరుగుందన్న అంశంపై చర్చించారు. ఈ



సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని తెచ్చింది. కొత్త మార్గదర్శకాల ద్వారా గతానికంటే 25 రోజులు ఎక్కువగా పేదలకు ఉపాధి కల్పించే అవకాశం లభించింది. దీంతో పాటు రైతులకు,

2లో..

## నెలలో ఒక రోజు పల్లెలకు

# కేటాయించండి

**కాకినాడలో వైద్యులకు పవన్ కళ్యాణ్ పిలుపు**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైద్య వృత్తి కేవలం ఒక ఉద్యోగం కాదని, అది మానవత్వంతో కూడిన దైవ కార్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శనివారం కాకినాడలోని రంగరాయ మెడికల్ కళాశాల లో పూర్వ విద్యార్థుల సంఘం రూ.10.11 కోట్ల ఆర్థిక సాయంతో నిర్మించనున్న నూతన భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ, కనీసం నెలలో ఒక రోజైనా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు వెళ్లి

2లో..



## ఒడిశాలో కూలిపోయిన

# చార్టర్డ్ విమానం

**- రూర్కెలా నుండి భువనేశ్వర్‌కు వెళుతున్న చార్టర్డ్ విమానం**

2లో..



## నేను కూడా డాక్టర్‌నే..

**కానీ మీరనుకుంటున్నట్లు కాదు**

**- సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్యులను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరిగిన అంతర్జాతీయ గుండె సంబంధిత పరిశోధన అండ్ శిక్షణ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'నేను కూడా ఒక డాక్టర్‌నే.. అయితే మీరు శరీరానికి చికిత్స చేసే వైద్యులైతే నేను సమాజంలోని రుగ్మతలను నయం చేసే సోషల్ డాక్టర్‌ను' అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే క్రమంలో తనను తాను సామాజిక వైద్యుడిగా అభివర్ణించుకున్నారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం స్పష్టం చేశారు. కేవలం మందులు, ఆపరేషన్లతోనే కాకుండా ప్రభుత్వ విధానాలను మరింత మెరుగుపరచడం ద్వారా పేదలకు నాణ్యమైన చికిత్స అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

ఆరోగ్య పాలసీల రూపకల్పనలో వైద్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలని అవసరమైన సూచనలు ఇవ్వాలని కోరారు. పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛందంగా సిపిఆర్ ప్రక్రియపై శిక్షణ ఇవ్వాలని వైద్యులకు సూచించారు. దీనివల్ల ఆకస్మిక గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో సామాన్యులు కూడా ప్రాణాలు

2లో..

## మున్సిపల్ ఎన్నికల వేళ ఊహించని

# నిర్ణయం





**కీలక మలుపు దిశగా రాజకీయ పార్టీలు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పంచాయితీ ఎన్నికలు పూర్తి కావటంతో ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల దిశగా కసరత్తు జరుగుతోంది. సీఎం రేవంత్ జిల్లాల పర్యటనలు ఖరారయ్యాయి. అధికార కాంగ్రెస్ మున్సిపల్ పోరు వ్యూహం సిద్ధం చేసింది. అటు బీఆర్ఎస్, బీజేపీ సైతం ఈ ఎన్నికలకు సై అంటున్నాయి. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం షెడ్యూల్ ఎన్నికల తేదీల పై ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికలు ప్రధాన పార్టీలకు సెమీ ఫైనల్స్ గా మారుతున్నాయి. తెలంగాణలో సిసలైన రాజకీయ సమరం మొదలైంది. ప్రధాన పార్టీల పై పబ్లిక్ పల్స్ ఏంటో స్పష్టత వచ్చేందుకు సమయం ఆసన్నమైంది. మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఎన్నికల సంఘం తుది కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలోని ఆరు మున్సిపల్ కార్పొరేషన్లు, 117 మున్సిపాలిటీలకు ఈ ఎన్నికలు జరగనున్నాయి.

ఈ నెల 17న ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని సమాచారం. అదే విధంగా ఇదే నెల 21 లేదా 22 తేదీల్లో నోటిఫికేషన్ విడుదల చేసి.. ఫిబ్రవరి 20వ తేదీ లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఎన్నికల సంఘం భావిస్తోంది.

2లో..

# "హైడ్రా" సూపర్ సక్సెస్

**రూ.3,000 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం**

- సర్వే నంబర్ 44లో 15 ఎకరాలకు పైగా భూమిని కాపాడిన హైడ్రా
- తప్పుడు పత్రాలతో కబ్జాకు యత్నించినట్లు అధికారుల నిర్ధారణ
- ఆక్రమణల తొలగింపు.. భూమి చుట్టూ ఫెన్సింగ్, బోర్డుల ఏర్పాటు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై కొరడా ఝుళిపిస్తూ దూసుకుపోతుంది "హైడ్రా". చెరువుల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ టీమ్ సూపర్ సక్సెస్ ఫుల్ గా పని చేస్తోంది. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను పరిగణనలోకి

2లో..



# సంక్రాంతికి ఊరెళ్తున్నారా?

## ఇంటి భద్రత మరువకండి

**- సీపీ సజ్జనార్ కీలక సూచనలు**

2లో..



# భూభారతి రిజిస్ట్రేషన్ అక్రమాలపై కేసు నమోదు

**సీఎస్ సహా పలువురికి లోకాయుక్త కీలక ఆదేశాలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన భూభారతి రిజిస్ట్రేషన్ అక్రమాలపై లోకాయుక్త సీరియస్‌గా స్పందించింది. ఈ కుంభకోణానికి సంబంధించి మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా లోకాయుక్త సుమోటోగా కేసు నమోదు చేసి, సమగ్ర విచారణకు ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ భూ పరిపాలన శాఖ చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ), స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్, ఐజీ, మీ-సేవా కమిషనర్, జనగామ జిల్లా రిజిస్ట్రార్‌లకు నోటీసులు జారీ చేసింది. దీనిపై పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని లోకాయుక్త ఆదేశాలు జారీ చేసింది.

2లో..



# పల్లె బాట పట్టిన పట్టణం

కాకుండా హైదరాబాద్ శివారు ప్రాంతాలు, బెంగళూరు శివార్లలో ట్రాఫిక్ జామ్ జనాలకు చుక్కలు చూపిస్తోంది. ప్రస్తుతం ఈ ట్రాఫిక్ క్లియర్ అవ్వడానికి గంటల సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు.

### రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లు

సంక్రాంతి రద్దీని తట్టుకునేందుకు రైల్వే శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రెగ్యులర్‌గా నడిచే రైళ్లకు అదనంగా ట్రైన్స్ కలిపి మొత్తంగా 800లకుపైగా ట్రైన్స్‌ను నడుపుతోంది. వీటిలో కేవలం సంక్రాంతికి వెళ్లే వారి కోసమే 150కిపైగా ట్రైన్స్ రన్ చేస్తోంది. ఎన్ని ట్రైన్స్ నడుపుతున్నా ఊరికి వెళ్లే ప్రయాణికులకు మాత్రమే సీట్లు లభించడం లేదు. ఆన్‌లైన్‌లో రిజర్వేషన్లు పెట్టిన క్షణాల్లోనే ఫుల్ అవుతన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బెంగాల్, కర్ణాటక వెళ్లే ట్రైన్స్ కిటకిటలాడుతున్నాయి. ట్రైన్స్ ఏర్పాటు చేయడమే కాకుండా రైల్వేస్టేషన్లఅబశ్రీశ్రీపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రత్యేక బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషిన్లు అందుబాటులోకి తీసుకొచ్చారు. దీనికి తోడు ఆన్‌లైన్‌లో కూడా సాధారణ టికెట్ తీసుకునే ఫెసిలిటీ తీసుకొచ్చింది రైల్వే శాఖ. వీటిపై రాయితీ కూడా ఇస్తోంది.

### ఆర్టీసీ ప్రత్యేక సర్వీస్‌లు

ట్రైన్స్‌లో టికెట్ దొరకని వారు బస్‌లవైపు చూస్తున్నారు. అందుకే రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన రోడ్ రవాణా సంస్థలు ప్రత్యేక బస్‌లను ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్‌తో పోల్చుకుంటే తెలంగాణ ఎక్కువ స్పెషల్ బస్‌లను వేసింది. వాటికి స్పెషల్ ప్రైస్ పెట్టింది. ఆంధ్రప్రదేశ్ మాత్రం రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాలకు ప్రత్యేక సర్వీస్‌లు నడుపుతోంది. గతంతో పోల్చుకుంటే ఈసారి ప్రత్యేక సర్వీస్‌లు ఎక్కువగా లేకపోవడంతో జనాలకు ప్రైవేటు ఆపరేటర్లు దిక్కు అయ్యారు.

### అమాంతం రేట్లు పెంచిన ప్రైవేటు ఆపరేటర్లు

సంక్రాంతి రద్దీని దృష్టిలో పెట్టుకొని సాధారణ ఛార్జీలే వసూలు చేయాలని ప్రైవేటు ఆపరేటర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయినా సరే ప్రైవేటు ఆపరేటర్లు మాత్రం ఇష్టం వచ్చిన ధరలకు టికెట్లు అమ్ముతున్నారు. రద్దీకి తగ్గట్టుగా అప్పటికప్పుడు రేట్లు ఫిక్స్ చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో రేటు తక్కువగా కనిపిస్తున్నా ఖాళీలు లేవన్నట్టు చూపిస్తున్నారు. సరే నేరుగా ఏదైనా బస్ దొరుకుతుందేమో అని చూస్తే అక్కడ కూడా భారీగా టికెట్ రేట్లు పెంచి అమ్ముతున్నారు.

### కార్లకు భారీ డిమాండ్

పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ప్రయత్నించి విఫలమైన మరికొందరు లాంగ్ డ్రైవ్ లాంటి యాప్ సహాయాన్ని తీసుకుంటున్నారు. అందులో వారం రోజులకు కార్లను బుక్ చేసుకుంటున్నారు. మరికొందరు షేరింగ్ ఫెసిలిటీ ఉందమో అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఇలా ఏదో రకంగా ఊరుకు చేరిపోవాలని పండగను ఆనందంగా జరుపుకోవాలని చూస్తున్నారు.

# వ్యవసాయానికి ఆటంకం లేకుండా ఉపాధి

వ్యవసాయ పనులకు ఇబ్బంది లేకుండా చూసేలా నిబంధనలు విధించింది. దీని వల్ల అటు కూలీలకు ఇటు రైతులకు మేలు జరిగేలా చూసింది.'అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

### నరేగాతో 25వేల కిలోమీటర్ల మేర రోడ్లు వేశాం

'ఇప్పటి వరకు నరేగా పనుల్లో టీడీపీ హయాంలో మాత్రమే ఆస్తుల కల్పన జరిగింది. నరేగా పనుల్లో భాగంగా సుమారు 25 వేల కిలో మీటర్ల మేర రోడ్లు వేశాం. కానీ గత ప్రభుత్వం దీన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. గ్రామాల్లో ఆస్తుల కల్పనను నిర్లక్ష్యం చేసింది. ఇప్పుడు జీ-రామ్-జీ పథకాన్ని పక్కాగా ఇంప్లిమెంట్ చేయడం ద్వారా గ్రామాల్లో వివిధ రకాల వసతులు కల్పించవచ్చు.'అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 'నరేగా పథకంతో పోలిస్తే, జీ-రామ్-జీ స్కీంలో అదనంగా ఇంకొన్ని పనులు చేసుకునే వెసులుబాటు ఉంది. సోలార్ లైటింగ్ సిస్టం ఏర్పాట్లను ఈ స్కీం పరిధిలోకి తెచ్చారు. ఇలాంటి వాటి వల్ల గ్రామాల్లో మౌలిక వసతులు సమకూరుతాయి.' అని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

### స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలకు అనుగుణంగా

'రాష్ట్రాన్ని 10 సూత్రాల ఆధారంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఆ దిశగా పని చేస్తోంది. ఇప్పుడు నిర్దేశించుకున్న 10 సూత్రాల అమలుకు జీ-రామ్-జీ స్కీం ఉపయోగపడుతుంది. ఆయా సూత్రాల అమలుకు జీ-రామ్-జీ స్కీంలోని అంశాలు ఏ మేరకు ఉపకరిస్తాయో విశ్లేషించుకుని ప్రణాళికలు రూపొందించాలి.'అని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. 'కేంద్ర ప్రభుత్వంలోని వివిధ పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలిగితే.. రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయగలుగుతాం. ఈ స్కీంలో భాగంగా గ్రామాల్లో గోకులాలు నిర్మించుకోవచ్చు, ప్లాంటేషన్ చేసుకోవచ్చు, పశు గ్రాసం పండించుకుని ఉపాధి కల్పించవచ్చు. అలాగే ప్రతి ఇంటికి తాగునీరు అందించే జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధార వంటి పథకాలను ఈ స్కీంకు అనుసంధానం చేయవచ్చు. పాఠశాలలు, ఆస్పత్రులు, కమ్యూనిటీ సెంటర్లు ఇలాంటి వాటిని నిర్మించుకోవడం లేదా రిపేర్లు చేసుకోవడం వంటి వాటి ద్వారా ఆస్తులను మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చు. ఇలా ప్రణాళికబద్ధంగా వెళ్లడం ద్వారా రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులను ఈ స్కీం ద్వారా సమకూర్చుకునే అవకాశం ఉంటుంది. అదే సమయంలో గ్రామ వికాసం సాధ్యమవుతుంది.'అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.'గ్రామ సభల్లో ఏయే పనులు చేపట్టాలనే అంశంపై ఆమోదం తీసుకోవడం, అలాగే ఏయే రోజుల్లో పనులు చేపట్టాలనే విషయం మీద కూడా గ్రామ సభల్లో చర్చించి, గ్రామస్థుల సూచనలను పరిగణనలోకి తీసుకుని నోటిఫై చేయాలి. అలాగే జీ రామ్ జీ స్కీం కింద ఎలాంటి పనులు చేపడుతున్నామనే విషయాన్ని ఆన్ లైన్లో పొందుపరచాలి. ప్రణాళిక బద్ధంగా వికసిత భారత్, స్వర్ణాంధ్ర -- 2047 లక్ష్యాలు నెరవేరుతాయి. దీనిపై ఓ పక్క మూడు పార్టీలు ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తూనే మరోవైపు అసెంబ్లీలో కూడా చర్చ చేపడతాం. డిప్యూటీ సీఎంతో కూడా మూడు పార్టీలకు చెందిన నేతలు సమావేశమై ఆయన సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి.'అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

### గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఆస్కారం: మంత్రి కందుల దుర్గేష్

'సీఎం చంద్రబాబు 2014-19 మధ్య కాలంలో సీఎంగా ఉన్నప్పుడు ఉపాధి హామీ కింద గ్రామాల్లో ఎన్నో ఆస్తులను సృష్టించగలిగారు. ఇప్పుడు జీ రామ్ జీ పథకం ద్వారా నీటి భద్రత, గ్రామాల్లో మౌలిక వసతులు, జీవనోపాధికి ఆసరాగా నిలవడం, అలాగే వివిధ నిర్మాణాలు చేపట్టవచ్చు.'అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.'గ్రామాల్లో, అటవీప్రాంతాల్లో చెక్ డ్యాంల నిర్మాణం ద్వారా నీటి సంరక్షణ, భూగర్భ జలాల వృద్ధి వంటి అంశాలపై ఫోకస్ పెట్టవచ్చు. ఎలాంటి అవినీతికి తావు ఇవ్వకుండా, ఈ పథకం అమలు చేసేలా కేంద్రం రూపొందించిన నిబంధనలు బాగున్నాయి. ఇందులో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాటు స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేసేలా ఈ స్కీంను కేంద్రం రూపొందించింది. దీనిపై త్వరలో డిప్యూటీ సీఎంతో భేటీ జరుపుతాం.'అని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

### అవినీతికి తావు ఇవ్వని విధానం : మాధవ్

'గ్రామీణ స్థాయిలో ఉపాధి కల్పించే నిమిత్తం కొత్తగా తెచ్చిన జీ రామ్ జీ పథకంలో అవినీతికి తావు లేకుండా పటిష్టమైన వ్యవస్థను తీర్చిదిద్దారు. పూర్తి స్థాయిలో సాంకేతికతను వినియోగిస్తూ పథకాన్ని కేంద్రం రూపొందించింది.'అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు.'జియో రిఫరెన్స్ తో పాటు బయో మెట్రిక్ జియో స్పేషియల్ టెక్నాలజీ ద్వారా పథకాన్ని పర్యవేక్షించే అవకాశం ఉంది. గతంలో మాదిరిగా ఉపాధి శ్రామికులకు దినసరి వేతనాల చెల్లింపుల్లో కూడా జాప్యం జరగదు. ఈ పథకం ద్వారా ఉపాధితో పాటు ఆస్తుల కల్పనకు పెద్ద ఎత్తున ప్రాధాన్యతిచ్చే దిశగా కేంద్రం పని చేస్తోంది.

పీఎం గతి శక్తితో అనుసంధానం ద్వారా అందరికి అభివృద్ధి ఫలాలు అందేలా కేంద్రం జాగ్రత్తలు తీసుకుని ఈ పథకాన్ని రూపొందించింది.'అని బీజేపీ చీఫ్ వెల్లడించారు.'ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో ఈ పథకం ఏపీలో సమర్థవంతంగా అమలు అవుతుంది. అవకాశాలను అందిపుచ్చుకునే నాయకత్వం ఇప్పుడు ఏపీలో అధికారంలో ఉంది. కాబట్టి ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ సమావేశంలో కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకంలోని అంశాలను పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు సీఎంకు వివరించారు. అలాగే నరేగా పథకంలో కవర్ కాని కొన్ని అంశాలను జీ రామ్ జీ పథకంలో కవర్ చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తెచ్చారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా?

## ఇంటి భద్రత మరువకండి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ ఖాళీ అవుతోంది. నగరంలోని ప్రజలంతా సొంతూళ్ల బాట పట్టారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలకు సంక్రాంతి పండగకు ఈ నెల 10 నుంచి 18 వరకు సెలవులు ప్రకటించారు. దాంతో నగర ప్రజలు సొంతూళ్లకు వెళ్లడం లేదా విహారయాత్రలకు వెళ్తున్నారు. అయితే చోరీల సీజన్ కూడా ఇదే కావడంతో పోలీసులు తగు జాగ్రత్తలు చెబుతున్నారు. ఇళ్లకు తాళం వేసి వెళ్లే ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేస్తున్నారు. తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలు జరుగుతున్న క్రమంలో నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక సూచనలు చేశారు.సంక్రాంతి పండగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే ప్రజలకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక సూచనలు చేశారు. ఈ సీజన్ లో చోరీలు అధికంగా జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇంటి భద్రత మరువొద్దంటూ పలు సూచనలు చేశారు. పండగ వేళ దొంగల కన్ను తాళం వేసిన ఇళ్లపైనే ఉంటుందన్నారు. నగదు, ఆభరణాలు బ్యాంక్ లాకర్లలో దాచుకోవాలన్నారు. అలాగే సోషల్ మీడియాలో ట్రావెల్ అప్ డేట్స్ పెట్టొద్దని సూచించారు. ఎక్కువ రోజులపాటు సొంతూళ్లకు వెళ్లేవాళ్లు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఏదైనా అనుమానం వస్తే డయల్ 100 కి కాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా ట్వీట్ చేశారు. "సంక్రాంతికి ఊరెళ్తున్నారా? ఇంటి భద్రత మరువకండి! పండుగ వేళ దొంగల కన్ను తాళం వేసిన ఇళ్లపైనే ఉంటుంది. నగదు, ఆభరణాలు బ్యాంక్ లాకర్లలో దాచుకోండి. సోషల్ మీడియాలో ట్రావెల్ అప్‌డేట్స్ పెట్టకండి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. అనుమానం వస్తే డయల్ 100 కి కాల్ చేయండి, మీ భద్రతే మా బాధ్యత. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు!" అని సీపీ సజ్జనార్ ట్వీట్ చేశారు. మరోవైపు సంక్రాంతి పండగకు నగరంలోని ప్రజలు సొంతూళ్లకు వెళ్తున్న క్రమంలో రహదారులపై రద్దీ పెరిగింది. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ గంటగంటకూ పెరుగుతోంది. మరోవైపు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాల్సిందిగా పోలీసులు సూచిస్తున్నారు. నేడు, రేపు రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ముస్సిపల్ ఎన్నికల వేళ ఊహించని నిర్ణయం

ఈసారి బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎస్ఈసీ ఎన్నికలకు వెళ్తున్నది. దీంతో, ఇప్పుడు ఈ ఎన్నికలు ప్రధాన పార్టీలకు ప్రతిష్మాత్మకంగా మారుతోంది. పంచాయితీ ఎన్నికల ఫలితాల తరువాత కాంగ్రెస్ - బీఆర్ఎస్ లో మున్సిపల్ పోరులో విజయం పైన ధీమా పెరిగింది. దీంతో, వీలైనంత త్వరగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని అధికార కాంగ్రెస్ భావిస్తోంది. విద్యార్థుల పరీక్షల సీజన్ ప్రారంభానికి ముందే ప్రక్రియను ముగించాలని చూస్తున్నారు. అయితే, ఓటరు జాబితాలు తప్పుల తడకగా ఉన్నట్టు ఇప్పటికే అనేక జిల్లాల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. ఒక్కో కుటుంబం ఓట్లు వేర్వేరు చోట్ల ఉన్నట్టుగా ఆరోపణలు వచ్చాయి.ఈ నేపథ్యంలో ఈ నెల 10న పూర్తి కావాల్సిన తుది ఓటరు జాబితా ప్రకటన 12న ప్రచురించేలా అవకాశం కల్పించాలని ఇటీవల ఎస్ఈసీతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల ఎన్నికల అధికారులు కోరినట్టు తెలిసింది. రాష్ట్రంలోని 32 జిల్లాల పరిధిలోని 6 మున్సిపల్ కార్పొరేషన్లలోని 366 వార్డులు, 117 మున్సిపాలిటీల పరిధిలోని 2,630 వార్డులకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను ఈ నెల 12న ప్రచురించాలని కమిషనర్ ఆదేశించారు. దీంతో, రాష్ట్రంలో ఈ నెల 17న మున్సిపల్ షెడ్యూల్ విడుదల అయితే, ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది.

# భూభారతి రిజిస్ట్రేషన్ అక్రమాలపై కేసు నమోదు

**ఎలా మోసం చేస్తారంటే..** ఈ అక్రమాల తీరు పరిశీలిస్తే, భూభారతి పోర్టల్‌ను అడ్డాగా చేసుకుని ఒక ముఠా భారీ కుంభకోణానికి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించాల్సిన స్టాంప్ డ్యూటీ చార్జీలను ప్రభుత్వానికి చేరకుండా ఈ ముఠా కాజేస్తోంది. థర్డ్ పార్టీ అప్లికేషన్ల సహాయంతో అసలు చలాన్ మొత్తాన్ని ఎడిట్ చేస్తూ, తక్కువ మొత్తాన్ని చూపిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. జనగామలో ఒకే రోజు 10 చలాన్లకు సంబంధించి దాదాపు 8,55,577 రూపాయలను (8 లక్షల 55 వేల 5 వందల 77 రూపాయలు) పక్కదారి పట్టించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

**చలాన్లు ఎడిట్ చేసి మోసాలు** ఈ వ్యవహారంపై అనుమానం వచ్చిన ఉన్నతాధికారులు లోతైన విచారణకు ఆదేశించగా, జనగామ తహసిల్దార్ ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. యాదాద్రికి చెందిన ఒక ఇంటర్నెట్ సెంటర్ నిర్వాహకుడు చలాన్లను ఎడిట్ చేసి, పేమెంట్ జరిగినట్లుగా నకిలీ పత్రాలు సృష్టిస్తున్నట్లు గుర్తించారు. అయితే, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సిబ్బంది సహకారం లేకుండా ఈ స్థాయి మోసం సాధ్యం కాదని అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలో సీసీఎల్ఏ టెక్నికల్ టీమ్ పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ధరణి స్లాట్ బుకింగ్ సమయం నుండే ఈ తరహా మోసాలు కొనసాగుతున్నట్లు సమాచారం.

**టెక్నికల్ లోపాలను వాడుకుని కోట్లు కాజేస్తున్నారు :** రిజిస్ట్రేషన్ సాఫ్ట్‌వేర్‌లో ఉన్న భద్రతా లోపాలను కేటుగాళ్లు ఆసరాగా చేసుకుంటున్నారు. చలాన్ వెరిఫికేషన్ సిస్టమ్ సరిగ్గా పనిచేయకపోవడం వల్ల ఈ అక్రమాలు జరుగుతున్నట్లు భావిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆదాయానికి గండి: ఇలాంటి అక్రమాల వల్ల రాష్ట్ర ఖజానాకు అందాల్సిన కోట్లాది రూపాయల స్టాంప్ డ్యూటీ ఆదాయం ప్రైవేటు వ్యక్తుల పరమవుతోంది. ఇప్పటికే ధరణి పోర్టల్‌లోని లోపాలపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం సమీక్ష నిర్వహిస్తుండగా, ఇప్పుడు భూభారతి అక్రమాలు బయటపడటం రెవెన్యూ శాఖలో కలకలం రేపుతోంది.

# "హైడ్రా" సూపర్ సక్సెస్

తీసుకుని ఫీల్డ్‌లోకి దిగి తక్షణ చర్యలు చేపడుతోంది. ఎక్కడ సమస్య ఉందో అక్కడే ప్రత్యక్షమై, యాక్షన్ మొదలు పెడుతూ ఆక్రమణలకు గురైన భూములకు విముక్తి కలిగిస్తోంది. ఇప్పుడు మరోసారి ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపింది. ఈ మేరకు హైడ్రా యంత్రాంగం మియాపూర్ ప్రాంతంలో మరో భారీ భూకబ్జా ప్రయత్నాన్ని భగ్నం చేసింది. బహిరంగ మార్కెట్ ప్రకారం మూడు వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన సుమారు 15 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. తప్పుడు పత్రాలతో జరుగుతున్న ఈ భూకబ్జా యత్నాలను సమర్థంగా అడ్డుకుందని అధికారులు వెల్లడించారు.ఈ ఆపరేషన్‌లో భాగంగా మియాపూర్ విలేజ్ పరిధిలోని మక్తా మహబూబ్‌పేట సర్వే నంబర్ 44లో గల ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు తమ అదుపులోకి తీసుకున్నారు. గతంలో 'హైడ్రా ప్రజావాణి'కి అందిన ఫిర్యాదుల మేరకు కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు ఈ దర్యాప్తు ప్రారంభమైంది. కాగా ఇదే సర్వే నంబర్‌లో గతంలోనూ హైడ్రా ఐదు ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. అదేవిధంగా మియాపూర్ - బాచుపల్లి ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న చెరువు కట్టపై అక్రమంగా నిర్మించిన 18 షట్టర్లను కూడా అధికారులు తొలగించిన విషయం తెలిసిందే. హైదరాబాద్ నగరంలో చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణకు హైడ్రా నిరంతరం కృషి చేస్తోంది. మక్తా మహబూబ్‌పేట భూములకు సంబంధించిన అక్రమ రిజిస్ట్రేషన్లు, ఒక సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్ వంటి ఉదంతాల నేపథ్యంలో హైడ్రా అధికారులు మరోసారి లోతైన విచారణ చేపట్టారు. ఈ విచారణలో సర్వే నంబర్ 44లో గల మొత్తం 43 ఎకరాల ప్రభుత్వ భూమిని తప్పుడు పత్రాలతో కబ్జా చేయడానికి పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నట్లు గుర్తించారు.ఇందులో భాగంగా సర్వే నంబర్ 159కి చెందిన నకిలీ పత్రాలను ఉపయోగించి, సర్వే నంబర్ 44లోని ఎకరన్నర ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న ఇమ్రాన్ అనే వ్యక్తిపై ఇప్పటికే కేసు నమోదు చేశారు. హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్న 15 ఎకరాల భూమి చుట్టూ కంచె వేసి, కబ్జా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ భారీ బోర్డులను సైతం ఏర్పాటు చేశారు. విలువైన ప్రభుత్వ భూమిని కాపాడటంతో పాటు అక్రమ రిజిస్ట్రేషన్లకు సహకరించిన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# రెండు తెలుగు రాష్ట్రాలు నీటి కోసం గొడవ పడొద్దు

గుర్తుంచుకోవాలన్నారు. నదీ గర్భం, నదీ పరివాహక ప్రాంతంకు కనీస తేడా తెలియకుండా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తమకు బుద్ధి చెప్పినా రాజధాని విషయంలో ఇప్పటికీ విషం చిమ్మడం మానలేదని విమర్శించారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడిన చంద్రబాబు, పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.నీటి విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య గొడవలు పడితే అంతిమంగా నష్టపోయేది తెలుగు ప్రజలేనని చంద్రబాబు స్పష్టం చేశారు. "రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుంది? తెలంగాణతో కలిసి సహకరించుకుని మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి" అని సూచించారు. నీటిని సమర్థవంతంగా వాడుకోవడం వల్లే రాయలసీమ స్వరూపం మారిందని, పట్టిసీమ ప్రాజెక్టు ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే రాయలసీమలో ఉద్యాన విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని, ప్రస్తుతం దేశంలోనే ఉద్యాన (హార్టికల్చర్) రంగంలో ఏపీ మొదటి స్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం కేవలం స్వార్థ రాజకీయాల కోసం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయకుండా ఆపేసిందని చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. 2020లో కేవలం మట్టి పనులు చేసి రూ.900 కోట్ల బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో నీటి విషయంలో రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని, ఎవరితోనూ రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత అనేదే లేకుండా చూసేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

# బీజేపీ ఓట్లకే గండీ.?

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ద్వారా మొత్తం ఓట్లలో దాదాపు 18.7 శాతం తొలగించగా తమిళనాడు (15%), గుజరాత్ (14.5%) కంటే అధికం. ఈ తొలగింపులకు మరణం, శాశ్వత వలస, పలుచోట్ల నమోదు మూడు కారణాలు ఉన్నాయని తెలిపారు.ముసాయిదా తుది జాబితా కాదని ఈసీ స్పష్టం చేసింది. తమ పేర్లు లేని ఓటర్లు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు ఫిబ్రవరి 6 వరకు అవకాశం ఉంది. ప్రధాన పట్టణ కేంద్రాలలో అత్యధిక తొలగింపులు లక్నో అత్యధికంగా 30.05 శాతం ఓట్లను తొలగించారు. గతంలో 3.99 మిలియన్ల నమోదిత ఓటర్లు ఉండగా, ముసాయిదా జాబితాలో 2.79 మిలియన్లు ఉన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ద్వారా భారీ మొత్తంలో ఓటర్ల తొలగింపుపై ప్రతిపక్ష సమాజ్‌వాద్ పార్టీ, కాంగ్రెస్‌లతో పాటు అధికార బీజేపీ కూడా ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం. యూపీ కాంగ్రెస్ చీఫ్ అజయ్ రాయ్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియ గందరగోళ వాతావరణాన్ని సృష్టించిందని ఆరోపించారు. దాదాపు 2.9 కోట్ల ఓటర్ల తొలగించడంపై ఖచ్చితంగా దర్యాప్తు జరగాలని, 11.3 మిలియన్ల ఫారాలు తిరిగి రాలేదని చెప్పడం ఒక లోతైన కుట్ర, దానిని దర్యాప్తు చేసి చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, బీజేపీ నాయకులు జాబితాలపై ఆందోళనలను వ్యక్తం చేశారు. భారీ సంఖ్యలో పార్టీ మద్దతుదారుల పేర్లు కనిపించకుండా పోయే అవకాశం ఉందని యోగి అన్నారు. ముఖ్యంగా పట్టణ కేంద్రాలలో భారీగా తొలగింపులు ఆందోళనకు గురిచేస్తోందని, నగరాలలో బీజేపీకి ఉన్న ఓటు బ్యాంకు బలహీనపడతుందని భయాలున్నాయని ఆ పార్టీ అన్నారు.ఈ ఆందోళన ముఖ్యంగా ఢిల్లీ, పరిసర నగరాల్లోని పట్టణ ప్రాంతాలలో ఎక్కువగా ఉంది. ఈ ప్రాంతాలకు పెద్ద సంఖ్యలో ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చినవారే ఉన్నారు. వీళ్లంతా తమ స్వస్థలాలలో ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి ఇష్టపడతారు. సవరణ తర్వాత 1.77 లక్షల పోలింగ్ బూత్‌లు ఉన్నాయని సీనియర్ బీజేపీ నాయకుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'ప్రతి బూత్‌కు 200 మంది ఓటర్లు చొప్పున 3.5 కోట్లకు పైగా నిజమైన ఓటర్లను నమోదు చేయించాలని పార్టీ నాయకులకు ఆదేశాలు వచ్చాయి. యువ ఓటర్ల వద్ద సరైన పత్రాలు లేకపోవడం లేదా ఓటర్ల జాబితాలోని లోపాల కారణంగా జాబితా నుంచి తొలగించినవారిని చేర్పించేందుకు ప్రయత్నిస్తున్నాం' అన్నారు. ప్రస్తుతం యూపీలో సుమారు 15.5 కోట్ల మంది అర్హత కలిగిన ఓటర్లు ఉంటారనే అంచనా ప్రకారం ఈ లక్ష్యాన్ని నిర్దేశించినట్లు ఆ నాయకుడు తెలిపారు.ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులపై అభ్యంతరాలను జనవరి 6 నుంచి ఫిబ్రవరి 6 వరకు స్వీకరిస్తామని, తుది ఓటర్ల జాబితాను మార్చి 6న ప్రచురిస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది.

# ఒడిశాలో కూలిపోయిన చార్టర్డ్ విమానం

భువనేశ్వర్ (ప్రశ్న న్యూస్) ఒడిశాలో శనివారం ఓ ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. సుందర్ ఘడ్ జిల్లాలోని రూర్కెలా ఎయిర్ స్ట్రిప్ కు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. 9 సీటర్లు కలిగిన ఈ విమానం టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలింది. సాంకేతిక కారణాలతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన కాసేపటికే సహాయక బృందాలు అక్కడికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టాయి. దీంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. ఇండియా వన్ ఎయిర్ సంస్థకు చెందిన ఈ చిన్న విమానం ప్రమాదానికి గురైన సమయంలో ఆరుగురు ప్రయాణికులు, ఇద్దరు పైలట్లు అందులో ఉన్నారు. అయితే పైలట్లు చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. ఫ్లైట్ లో ప్రయాణిస్తున్న వారు గాయాలతో తప్పించుకున్నారు. విమానం టేకాఫ్ కాగానే సాంకేతిక లోపం ఎదురుకావడంతో అదుపు తప్పి ఇలా కుప్పకూలినట్లు సమాచారం.ఘటన జరిగిన వెంటనే అత్యవసర ప్రతిస్పందన బృందాలు ప్రమాద స్థలానికి చేరుకున్నాయి. గాయపడిన ప్రయాణీకులు , సిబ్బందిని తక్షణ వైద్య సాయం కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అందరూ ప్రమాదం నుండి బయటపడ్డారని , ప్రస్తుతం చికిత్స పొందుతున్నారని అధికారులు తెలిపారు. డిప్యూటీ ఫైర్ ఆఫీసర్ ఉమాకాంత నాయక్ మాట్లాడుతూ.. ఈ విమానం భువనేశ్వర్ నుండి రూర్కెలాకు వస్తోందని, ఏటీసీతో కనెక్షన్ తెగిపోయి కాసేపు జాడ తెలియలేదని వెల్లడించారు. చివరికి విమానం అత్యవసరంగా ల్యాండ్ అయిందని తెలిసిందన్నారు. ఇందులో ఉన్న నలుగురు ప్రయాణికులు, ఇద్దరు సిబ్బంది గాయపడినట్లు తెలిపారు. విమానాన్ని సురక్షితమైన ప్రదేశంలో ల్యాండ్ చేసినందుకు పైలట్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# నెలలో ఒక రోజు పల్లెలకు కేటాయించండి

నిరుపేదలకు సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ అనీమియా వంటి సమస్యలు ఉన్నాయని, నిపుణులైన వైద్యులు అటువంటి ప్రాంతాలపై దృష్టి సారించాలని కోరారు.రంగరాయ మెడికల్ కళాశాల గొప్పతనాన్ని పవన్ ప్రశంసించారు. 1958లో దాతల సహకారంతో ప్రారంభమైన ఈ కళాశాల పునాదుల్లోనే సేవాగుణం ఉందని పవన్ కళ్యాణ్ గారు అన్నారు. ఎందరో మహానుభావుల కృషి, దాతృత్వంతో వెలసిన ఈ విద్యాసంస్థ నేడు వేలాది మంది వైద్యులను సమాజానికి అందిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. చదువుకున్న కళాశాల పట్ల కృతజ్ఞతతో పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు ముందుకు వచ్చి నూతన భవన నిర్మాణం చేపట్టడం అభినందనీయమని, ప్రతి కళాశాల పూర్వ విద్యార్థులు ఇలాగే ఆలోచిస్తే ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రైవేటు పరం కాకుండా మరింత బలోపేతం అవుతాయని ఆకాంక్షించారు.

యువతలో విశాల దృక్పథం ఉండాలని, కుల, మత, ప్రాంత బేధాలకు అతీతంగా సమాజం గురించి ఆలోచించాలని యువ వైద్యులకు ఆయన సూచించారు. కొందరు ఇరుకు మనస్తత్వంతో వ్యవహరిస్తున్నారని, అది అభివృద్ధికి ఆటంకమని పేర్కొన్నారు. అరకు ప్రాంతంలో సికిల్ సెల్ అనీమియా బాధితుల కోసం తన వంతుగా దాతల సహకారంతో బ్లడ్ బ్యాంక్ భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. వైద్యులు అందించే సామాజిక సేవలకు తమ కూటమి ప్రభుత్వం, ప్రధాని మోదీ , సీఎం చంద్రబాబు ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. జీఎస్ ఎల్ మెడికల్ కళాశాల, నియో సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ డెంటల్ స్క్రీనింగ్ వాహనాలను పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. ఈ వాహనాలు పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు ఉచిత దంత చికిత్స అందిస్తాయని, వీటిలోని అధునాతన 3డి స్కాన్ టెక్నాలజీ ద్వారా సమస్యలను త్వరగా గుర్తించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోగులకు, చిన్నారులకు డెంటల్ కిట్లను పంపిణీ చేశారు.

# నేను కూడా డాక్టర్‌నే.. కానీ మీరనుకుంటున్నట్లు కాదు

కాపాడే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారుతోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. వైద్యులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అదే సమయంలో రోగి నాడిని పట్టుకోవడం అంటే వారి బాధను అర్థం చేసుకోవడం మర్చిపోవద్దని సూచించారు.

ఫార్మా అండ్ హెల్త్ కేర్ రంగాల్లో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందని.. తెలంగాణను ప్రపంచంలోనే అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ ఆశయమని చెప్పారు. గుండె జబ్బులను నివారించే ప్రతిష్టాత్మక లక్ష్యంలో ప్రభుత్వం, వైద్యులు కలిసి అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతతో పనిచేసే వైద్యులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సమాజంలో ఉన్న సమస్యలను పరిష్కరించడం, పాలనలో లోపాలను సరిదిద్దడం ద్వారా ఒక సామాజిక వైద్యుడిగా తాను నిరంతరం శ్రమిస్తానని సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో చెప్పుకొచ్చారు.

# ఆ ఐదుగురు ఎవరు ?

**హైదరాబాద్** తెలంగాణ క్యాబినెట్లో..ఇప్పుడు ఒకటే చర్చ. అమాత్యులపై ఆరోపణలు..వివాదాలతో..ఎవరి సీటుకు ఎసరు వస్తుందనేది హాట్ టాపిక్ అవుతోంది. ఇప్పటిదాకా ఖాళీగా ఉన్న రెండు బెర్తులపైనే ఆశలు పెట్టుకున్న ఎమ్మెల్యేలకు..ఇప్పుడు ఖాళీ కాబోయే బెర్తులూ కూడా ఊరిస్తున్నాయట. దక్షిణ తెలంగాణకు చెందిన సీనియర్ మంత్రి ఓ మహిళా అధికారితో నడిపిన..నడుపుతున్న వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఎక్కడ చూసినా ఆ మంత్రెవరు..? ఆ అధికారెవరన్న చర్చే. ఆయన తెరచాటు వ్యవహారాలు..సర్కార్‌కు బ్యాడ్ నేమ్ తెచ్చిపెడుతున్నాయట. సదరు మంత్రి కారణంగా ఇద్దరు మహిళా అధికారుల బదిలీలు కూడా జరిగాయటపార్టీలో అందరికన్నా తానే సీనియర్ అని చెప్పుకునే ఆ సదరు అమాత్యుల వారికి సంబంధించిన పూర్తి డేటా..ఇంటలిజెన్స్ రిపోర్టు ఢిల్లీకి కూడా చేరిపోయిందట. దీంతో గత అసెంబ్లీ సమావేశాల్లో ఒంటికాలిపై లేచిన ఆ అమాత్యుడు..ఈ సెషన్‌లో పూర్తిగా సైలెంట్ అయిపోయారట. ఈ నేపథ్యంలోనే ఆయన కుర్చీకి ఎసరు తప్పదనే ప్రచారం జరుగుతోంది.ఇక దక్షిణ తెలంగాణకే చెందిన మరో సీనియర్ మంత్రిది ఇదే పరిస్థితి అంటున్నారు. ఎన్నికల ముందే హస్తం గూటికి చేరి..ఇప్పుడు అమాత్యులుగా ఉన్న ఆ మంత్రిగారికి కూడా ఉద్వాసన తప్పదంటున్నారు. ఆర్టీఐ ద్వారా తన శాఖలోని అధికారుల దందాలను ఆ మంత్రే బయట పెట్టడమే కారణమనే టాక్ నడుస్తోంది. వీరిద్దరూ తెలంగాణ ఉద్యమానికి తామే బ్రాండ్ అంబాసిడర్లం అని కూడా చెప్పుకునే నేతలే కావడం మరో విశేషం.ఇక మరో ఉత్తర తెలంగాణ మంత్రిది ఇంకో కథ. హైదరాబాద్‌లో అంతా తానై చక్రం తిప్పుతున్న సదరు మంత్రి చేష్టలు..సర్కార్‌కు హెడెక్‌గా మారాయట. మహిళా అధికారులు, నేతలతో జోక్‌లు..వింత పలుకులతో ఆయన తీరు చర్చనీయాంశంగా మారిందంటున్నారు. సదరు మంత్రి తీరుపై ఇప్పటికే కొందరు అధికారులు..సీఎంవో దృష్టికి తీసుకెళ్లారట. ఇది చాలదన్నట్లు..ఇటీవల ఒకరిద్దరు మహిళా జర్నలిస్టులతో కూడా ఆయన సన్నిహితంగా ఉంటూ..వాట్సప్ కాల్స్..ఇన్‌స్టాలో మెస్సేజ్‌లు పెడుతూ టీనేజర్‌గా మారిపోయారన్న గుసగుసలు విన్పిస్తున్నాయి. ఈ వ్యవహారంతో సదరు అమాత్యులవారికి ఉద్వాసన తప్పదన్న గుసగుసలు సెక్రటేరియట్లో రచ్చ రంబోలా చేస్తున్నాయి.ఇంకో సీనియర్ మంత్రిపై కూడా?చిలిపి చేష్టలు, కరప్షన్ అలిగేషన్స్‌తో గందరగోళం నెలకొందట. సమైఖ్య రాష్ట్రంలోనే..సీనియర్ మోస్ట్ నేతగా ఉన్న ఆయనకు ఓ టైప్ ఆఫ్ డ్యాషింగ్ లీడర్‌గా పేరుంది. ఈ సదరు మంత్రితో సూటిగా మాట్లాడాలంటే..అధికారులే కాదు..తోటి లీడర్స్ కూడా జంకుతుంటారు. తన అనుకున్న వారిపై ట్రాన్స్‌ఫర్స్ గాలి సోకకుండా.. ప్రొటెక్టర్‌గా ఉంటుంటడం వెనుక ఏవో మతలబులున్నాయనే టాక్ నడుస్తోంది. అవినీతి ఆరోపణలు పెరిగిపోవడంతో ఆయనపై కూడా రిపోర్టులు రెడీ అయ్యాయని తెలుస్తోంది.ఉత్తర తెంగాణకు చెందిన మరో సీనియర్ మహిళా మంత్రి పదవి కూడా..క్యాబినెట్ విస్తరణలో గల్లంతు అవడం పక్కా అంటున్నారు. సర్కార్ ఏర్పడిన కొత్తలో ఈ సీనియర్ మంత్రి నోటి మాటతో రేవంత్ సర్కార్‌కు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడగా..తన ఇంటి మనిషి అవినీతి వ్యవహారాన్ని వెనుకేసుకుని రావడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. అది ఇప్పటికీ విపక్షాలకు అస్త్రంగా ఉంటూనే వస్తోంది. ఈ అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని ఆ మహిళా మంత్రిని క్యాబినెట్ నుంచి తప్పిస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీంతో సదరు మహిళా మంత్రికి విస్తరణ మాట వింటే చాలు కంటి మీద కునుకు రావడం లేదట.ఐదుగురు మంత్రులకు ఉద్వాసన పలికితే..అప్పుడు కేబినెట్ లో ఖాళీ బెర్తుల సంఖ్య ఆరుకు చేరనుంది.

అటు అజారుద్దీన్ స్థానం కూడా ఊగిసలాటలోనే ఉండటంతో కేబినెట్ లో బెర్తుల కోసం దాదాపు డజన్ మంది కాపు కాసుకుని కూర్చున్నారట. ఇప్పటికే ఈ లిస్టులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ విజయశాంతి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వీరితో పాటు తొలిసారి ఎన్నికై అసెంబ్లీ లోపలా, బయట.. ఫైర్ బ్రాండ్ లీడర్లుగా ఎస్టాబ్లిష్ అవుతున్న మరికొందరు యువ ఎమ్మెల్యేలకు కూడా అదృష్టం కలిసి రావచ్చని టాక్ నడుస్తోంది.

## ఖమ్మం, తాడేపల్లిలో పోస్టర్ల కలకలం

**ఖమ్మం,** లేటెస్ట్‌గా వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చేసిన వ్యాఖ్యలు మరింత ఇంట్రెస్టింగ్‌గా మారాయి. వైసీపీ క్యాడర్..తెలంగాణలో కేసీఆర్ గెలవాలని కోరుకుంటారని.. బీఆర్ఎస్ క్యాడర్ ఏపీలో జగన్ అధికారంలోకి రావాలని కోరుకుంటారని చెప్పారు. దీనికి ఆయన ఒక ఈక్వేషన్ కూడా చెప్పి చర్చకు దారి తీశారు. అదే దుష్మన్ కా దుష్మన్ అప్నా దోస్త్ అనే పాయింట్ తప్ప..వేరే కారణాలు ఏమి ఉండవంటూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిజానికి తెలంగాణలో రేవంత్ సీఎం అయినప్పుడు కాంగ్రెస్ ర్యాలీల్లో ..రేవంత్ ఇంటి దగ్గర టీడీపీ జెండాలు కనిపించాయి. మరోవైపు జగన్ పర్యటనల్లో కేసీఆర్, కేటీఆర్ ఫోటోలు కనిపించడం కూడా పొలిటికల్ ఇంట్రెస్టింగ్‌గా మారింది.లేటెస్ట్‌గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం పర్యటనలో..వైసీపీ జెండాలు కనిపించాయి. కేటీఆర్ ర్యాలీలో వైసీపీ ఫ్లాగ్స్‌తో, జగన్ నినాదాలతో సందడి చేశారు ఫ్యాన్ పార్టీ అభిమానులు. ఖమ్మం జిల్లాలో వైసీపీకి పట్టుంది. టీడీపీకి కూడా క్యాస్ట్ ఈక్వేషన్స్ పరంగా మంచి బలమే ఉంది. ఇప్పుడు ఖమ్మం జిల్లాలో ఇటు కాంగ్రెస్‌లో కీలకంగా ఉన్న నేతలు..అటు బీఆర్ఎస్‌లో కీలకంగా ఉన్న నేతలు వైసీపీ, టీడీపీ నుంచి వచ్చిన వారే. 2014లో ఖమ్మంలో మూడు ఎమ్మెల్యేలు సహా, ఒక ఎంపీ సీటును గెలుచుకుంది వైసీపీ. టీడీపీ కూడా ఖమ్మంలో ఒక సీటును, 2018లో రెండు సీట్లను గెలుచుకుంది. సీట్ల పరంగానే కాదు..వైసీపీ, టీడీపీ అభిమానులు కూడా ఖమ్మం జిల్లాలో డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా ఉన్నారు.అయితే రేవంత్ ఆల్రెడీ చంద్రబాబుతో కలిసి పని చేసిన నేతగా..వాళ్లిద్దరూ ఒక్కటే అన్న భావనతో..గత ఎన్నికల్లో తెలంగాణలో టీడీపీ క్యాడర్ ఔట్‌రైట్‌గా కాంగ్రెస్‌కు సపోర్ట్ చేసిందన్న ప్రచారం ఉంది. అయితే ఇప్పుడు కార్పొరేషన్ ఎన్నికలు రాబోతున్న వేళ కేటీఆర్ ఖమ్మం పర్యటనలో వైసీపీ ఫ్లాగ్స్ కనిపించడం చర్చకు దారితీస్తోంది. ఖమ్మంలో వైసీపీ క్యాడర్, జగన్ అభిమానులు బీఆర్ఎస్ వెంట మద్దతుగా నిలిస్తే..పోటీ మరోలా ఉంటుందన్న అంచనాలున్నాయి.అటు ఏపీ మాజీ సీఎం జగన్ కార్యక్రమాల ఫ్లెక్సీల్లో కేసీఆర్, కేటీఆర్ ఫోటోలు.

బీఆర్ఎస్ కార్యక్రమాల్లో వైఎస్ జగన్ ఫ్లెక్సీలు, వైసీపీ జెండాలు కనిపించడంతో తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో అసలేం జరుగుతోందన్నది హాట్ టాపిక్‌గా మారింది. గతేడాది నవంబర్‌లో వైఎస్ జగన్ హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టుకు వచ్చిన సందర్భంగా అభిమానులు ఆయనకు భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీబీఐ కోర్టు దగ్గర ఓ అభిమాని ప్రదర్శించిన ఫ్లెక్సీలో జగన్‌తో పాటు కేటీఆర్ ఫోటోను ఉంచారు. జగన్ కోర్టు నుంచి లోటస్ పాండ్ కు వెళ్లే క్రమంలో వైసీపీ జెండాలతో పాటు అక్కడక్కడ బీఆర్ఎస్ జెండాలు కూడా కనిపించాయి.జగన్ పుట్టిన రోజు కూడా ఇదే సీన్ రిపీట్ అయ్యింది. జగన్ బర్త్ డే సందర్భంగా తాడేపల్లిలో కేసీఆర్, కేటీఆర్, జగన్‌తో కూడిన ఫ్లెక్సీ వెలిసింది. అది కూడా రాజకీయవర్గాల్లో ఆసక్తి రేపింది. ఇక ఇటు తెలంగాణ సీఎం రేవంత్..అటు ఏపీ సీఎం చంద్రబాబు దోస్తీ అనే ప్రచారం ఓవైపు..జగన్, కేసీఆర్ మిత్రులంటూ కాంగ్రెస్ విమర్శలు రెగ్యులర్ అయిపోయాయి. ఇలా తెలంగాణ సెంట్రిక్‌గా టీడీపీ వర్సెస్ వైసీపీ..బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ రాజకీయం?నెక్స్ట్ లెవల్ హీట్‌ను క్రియేట్ చేస్తోంది.

## టోల్ గేట్ల దగ్గర వాహనాల రద్దీ

**చౌటుప్పల్** సంక్రాంతి పండుగ వేళ జనాలు పట్నం నుంచి పల్లె బాట పడుతున్నారు. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్ గేట్ వద్ద సేమ్ సీన్. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపైనా భారీగా వాహనాల రద్దీ వుంది. టోల్ గేట్లను దాటేందుకు రెండు గంటల సమయం పడుతోంది. టోల్, ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ ని క్లియర్ చేయలేకపోతున్నారు.

### ఒకే రోజు..ఒకే ఊరిలో

## మూడు దొంగతనాలు

**మేడ్చల్** ఒకే రోజు ఒకే ఊరిలో ఓ దుండగుడు మూడు చోట్ల దొంగతనాలకు పాల్పడి అందినకాడికి నగదును దోచుకెళ్ళిన సంఘటన శామీర్పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మాపూర్లో చోటుచేసుకున్నాయి. గ్రామంలోని మూడు చోట్ల ఒకే రోజు దొంగతనం జరగగా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. లక్ష్మాపూర్ లో కిరాణ దుకాణం, ఎరువుల దుకాణం, ఆలయ హుండీని లక్ష్యంగా చేసుకుని గుర్తు తెలియని దుండగుడు షట్టర్ల తాళాలు పగులగొట్టి అందినకాడికి నగదు దోచుకెళ్లాడు. లక్ష్మాపూర్లో కిరాణా దుకాణం యజమాని గురువారం రాత్రి షాపు మూసి వెళ్లగా అర్ధరాత్రి సమయంలో దుండగుడు షట్టర్ తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి కౌంటర్లో ఉన్న నగదును ఎత్తుకెళ్లాడు.


ఫర్టిలైజర్ దుకాణం తాళాలు పగలగొట్టి సుమారు 40 వేల వరకు నగదు దోచుకెళ్లాడు. గ్రామపంచాయతీ ముందు ఉన్న శివాలయంలోని హుండీని పగులగొట్టి అందులోని డబ్బులను తీసుకుని, హుండీని కాళీ ప్రదేశంలో పడేసి వెళ్లాడు. ఉదయం షాపులు తెరవడానికి వచ్చిన యజమానులు తాళాలు విరిగివుండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, సీసీ కెమెరాల దృశ్యాల ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దొంగతనానికి గురైన దేవాలయం ఉండిని పరిశీలించారు. గ్రామంలో చోరీకి పాల్పడిన సంఘటనలు కొన్ని సీసీ కెమెరాలు దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నరుడే నారాయణుడని, మానవసేవయే మాధవసేవ యని చాటిచెప్పిన మహోన్నత మూర్తి స్వామి వివేకానంద

### - నేడు స్వామి వివేకానంద జయంతి

### - భారతీయులకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు

మతానికి కొత్త అర్థాన్ని, సేవకు పరమార్థాన్ని నిర్వచించి నరుడే నారాయణుడని, మానవసేవయే మాధవసేవ యని చాటిచెప్పిన మహోన్నత మూర్తి స్వామి వివేకానంద దేశ యువతకు సదా స్ఫూర్తిదాతగా నిలువాలని 1985లో భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజైన జనవరి 12ను జాతీయ యువజన దినోత్సవంగా నిర్ణయించింది.బలమే జీవనం...బలహీనతే మరణం..నువ్వు దేనినైతే ఆలోచిస్తావో ఆవిధంగానే తయారవుతావు. నిన్ను బలహీనుడిగా భావించుకుంటే చివరకు బలహీనుడివే అవుతావు..శక్తిమంతుడిగా భావించుకుంటే శక్తిమంతుడివే అవుతావు. సమస్త శక్తి నీలోనే ఉంది. దానినే విశ్వసించు, నీవు బలహీనుడవని ఎప్పుడూ తలపోయకు..ధీరుడవై నిలిచి నీలోని దివ్యత్వాన్ని ప్రకటించు...అంటూ సమస్త మానవాళిని భయం వదలి సమాజ సేవకు నడుంకట్టాలన్నారు స్వామి వివేకానంద. ఉక్కునరాలు, ఇనుపకండరాలు, వజ్రతుల్యమైన ధృడసంకల్పం, మొక్కవోని విశ్వాసం గల వందమంది యువకులు చాలు...ఈదేశాన్ని ప్రపంచంలో అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుపడానికి అంటూ ఎలాంటి యువత నేడు అవసరమో వివరించారు ఆమహనీయుడు. స్వామి సంక్షిప్త జీవిత చరిత్రకలకత్తాకు చెందిన ప్రసిద్ధ న్యాయవాది విశ్వనాథ దత్తా, ఆయన సతీమణి భువనేశ్వరీదేవి దంపతులకు నలుగురు కుమార్తెలు. ఒక మగబిడ్డ కావాలని భువనేశ్వరీ దేవి శివుణ్ణి ప్రార్థించింది. 1863 జనవరి 12తేదీ మకర సంక్రాంతి పర్వదినాన నరేంద్రనాథ్ జన్మించారు. ఆ శిశువే అనంతరం స్వామి వివేకానందుడిగా ప్రపంచ ప్రసిద్ధి చెందారు. చిన్నప్పుడు కొంటె పనులు చేసినా, పెంపుడు జంతువులతో ఆటలాడుతూ తల్లి చెప్పే భారత, రామాయణ ఇతిహాసాలను శ్రద్ధగా వినేవాడు.పాఠశాలలో చేరింది మొదలు కళాశాల స్థాయి వరకు ఆ బాలుడిలో అసాధారణ మేధాశక్తి, అద్భుత జ్ఞాపకశక్తిని చూసి సహవిద్యార్థులు, ఉపాధ్యాయులు సైతం ఆశ్చర్యపడేవారు. వివిధ క్రీడల్లో ప్రావీణ్యం చూపడంతోపాటు మూఢనమ్మకాలను నమ్మకుండా ధైర్యసాహసాలు ప్రదర్శించేవాడు. చిన్నప్పటినుంచే ధ్యానంపై దృష్టి నిలిపిన నరేన్ త్రాచుపాము సమీపించినా ధ్యానముద్ర వీడేవాడుకాదు. గదిలో బంధించినా నిరుపేదలను చూసి చలించి ఇంట్లో ఉన్నవన్నీ కిటికీలగుండా దానం చేసేవాడు. దేవుడంటే ఎవరు, ఎలా ఉంటాడో కనుక్కోవాలన్న తపనతో ఎంతమందిని అడిగి చూసినా ఫలితం లేకపోవడంతో దక్షిణేశ్వర కాళికాలయానికి వెళ్లి శ్రీరామకృష్ణ పరమహంసను కలుసుకున్నాడు. కోరుకుంటున్న శిష్యుడు, గురువు దొరికేసరికి రామకృష్ణులవారి సంతోషానికి, శిష్యుడి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. దైవసాక్షాత్కారం కోసం నిరంతర ధ్యానం చేశారు. పరివ్రాజకునిగా దేశసంచారం చేశారు. ఎన్నో క్షేత్రాలు తిరిగి భారతదేశంపై పూర్తి అవగాహనకు వచ్చారు. పేద ధనిక తేడాలకు కలత చెందేవారు. కన్యాకుమారి చేరుకుని ఆమె దివ్య సమక్షాన్ని అనుభూతి చెందిన స్వామిలో ఆధ్యాత్మికతతోపాటు దేశభక్తి మిళితమైంది. స్వామి ప్రసంగాలకు ముగ్ధులైన మద్రాసు ప్రజలు విరాళాలు సేకరించగా 30 ఏళ్ల వయసులో త్యాగభూమి నుంచి భోగభూమి అయిన అమెరికాకు వెళ్లారు. అక్కడ ఎన్నో కష్టాలు ఎదురైనా లెక్కచేయకుండా 1893 సెప్టెంబర్ 11న చికాగోలో ప్రారంభమైన సర్వమత మహాసభలో వివిధ మతాలకు చెందిన ప్రతినిధులు, దాదాపు 7వేల మంది శ్రోతలు ఉన్నసభలో స్వామి ప్రవేశించారు. అమెరికా సోదర సోదరీమణులారా నామతం గొప్పదంటే..కాదు కాదు నామతం గొప్పది అంటూ కొట్లాడుకుంటున్న కాలంలో కాషాయం కట్టిన ఓ సాధారణ సన్యాసిగా చికాగోలోని సర్వమత సమ్మేళనంలోకి అడుగుపెట్టి ఓ నా అమెరికా సోదర




సోదరీమణులారా అంటూ ఆత్మీయ సంబోధనతో ప్రపంచదేశాలకు భారతీయ సోదరభావాన్ని, ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. ఆయన ఆత్మీయ సంబోధన విని వేలాదిమంది లేచి రెండు నిమిషాలపాటు చప్పట్లతో ఆనందానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన అనర్గళంగా చేసిన విశ్వజనీన ప్రసంగానికి మంత్రముగ్ధులయ్యారు. అంతవరకు ఎవరికీ తెలియని స్వామి అసాధారణ ధార్మిక ప్రబోధకుడిగా కీర్తిగాంచారు. చికాగో వీధుల్లో వెలసిన ఆయన చిత్రపటాలకు వందనం చేయనివారు లేరంటే అతిశయోక్తికాదు. డిసెంబర్ 16న ఆయన మాతృభూమికి ప్రయాణమవుతుండగా ఆయనను వీడలేకనే అఖండ జనం ఆయనకు వీడ్కోలు పలికారు. మాతృదేశంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది.అనంతరం 1899 జూన్ 20న కూడా మరోమారు పాశ్చాత్య దేశాలలో పర్యటనకు వెళ్లివచ్చారు. తన నలభయ్యవ పుట్టిన రోజును చూడబోనని స్వామిజీ సూచించినట్లుగానే 1902 జూలై 4వ తేదీన రాత్రి 9:10గంటలకు స్వామీజీ మహాసమాధి పొందారు.

### మరువలేని 'నిరాడంబర ప్రధాని'

# లాల్ బహదూర్ శాస్త్రి

### - నేడు ఆయన వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )



భారతదేశ మరువలేని రెండవ'నిరాడంబర ప్రధాని' లాల్ బహదూర్ శాస్త్రి. ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్రధారి. భారతదేశపు నిరాడంబర ప్రధానులలో ఒకరైన లాల్ బహదూర్ శాస్త్రి ఉత్తరప్రదేశ్‌లోని మొఘల్ సరాయ్ గ్రామంలో 1904 అక్టోబర్ 2న జన్మించారు. ఎంతో దేశభక్తిగల ఆయన 1921లో సహాయ నిరాకరణోద్యమంలో అడుగుపెట్టారు. స్వాతంత్ర్య పోరాటంలో మొత్తం 9 సంవత్సరాలపాటు జైలులోనే గడిపారు. స్వాతంత్ర్యం అనంతరం ఉత్రప్రదేశ్ రాష్ట్రమంత్రిగా పనిచేసి ఆ తరువాత 1951లో లోక్ సభ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. మహాత్మా గాంధీ ప్రభావంతో అతను మొదట మహాత్మా గాంధీకి, తరువాత జవహర్‌లాల్ నెహ్రూకు నమ్మకస్తుడైన అనుచరుడయ్యాడు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అతను భారతదేశ ప్రభుత్వంలో చేరి జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వంలో మొదట రైల్వే మంత్రిగా (1951?56), తరువాత హోంమంత్రిగానేకాక ఇతర బాధ్యతలను కూడా చేపట్టాడు. నెహ్రూ అనంతరం ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. అతను 1965 ఇండో-పాకిస్థాన్ యుద్ధం కాలంలో దేశాన్ని నడిపించాడు. అతని నినాదం "జై జవాన్ జై కిసాన్" యుద్ధ సమయంలో బాగా ప్రాచుర్యంలోనికి వచ్చి ప్రస్తుత కాలం వరకు ప్రజల హృదయాల్లో గుర్తుండిపోయింది. ఈ యుద్ధం 1966 జనవరి 10న తాష్కెంట్ ఒప్పందం ద్వారా యుద్ధం పూర్తి అయినది. ఒప్పందం జరిగిన తరువాత దినం తాష్కెంట్లో అతను గుండెపోటుతో మరణించినట్లు చెప్పబడింది. కానీ ఈ మరణానికి అనేక కారణాలు చెప్పబడినప్పటికీ అది సి.ఐ.ఎ ద్వారా జరిగిన ప్రణాళికాబద్ధమైన హత్యగా చెప్పబడింది. కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా పనిచేస్తూ రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆ తరువాత రవాణా మంత్రిగా, హోంమంత్రిగా పనిచేశారు. 1964లో జవహర్ లాల్ నెహ్రూ ఆకస్మిక మరణం తర్వాత లాల్ బహదూర్ శాస్త్రిగారు ప్రధానమంత్రి అయ్యారు. దేశం ఆర్థిక సంక్షోభంలో ఉంటే గ్రీన్ రివల్యూషన్‌కు బాటలు వేశారు. భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య ఒప్పందం కోసం రష్యా చేరిన లాల్ బహదూర్ శాస్త్రి తాష్కెంట్ ఒప్పందంపైన 1966 జనవరి 10న సంతకాలు చేశారు. ఆ మర్నాడు 1966 జనవరి 11న గుండెపోటుతో తాష్కెంట్‌లోనే ఆయన మరణించారు. మరణానంతరం 1966లో భారత ప్రభుత్వం ఆయనకు 'భారతరత్న' ఇచ్చి గౌరవించింది.

### స్మశాన సుందరీకరణ పనులు

## కలగానే మిగిలేనా?

- చస్తే పూడ్చడానికి, కాల్చడానికి స్థలం లేదు నడవాలంటే రోడ్డు లేదు
- నిజాం చెరువు ట్యాంక్ బండ్ కలగానే మిగిలేనా ?




**మహబూబాబాద్** జీవించి ఉన్నప్పుడు ప్రజలు చెల్లించే పన్నులు ప్రభుత్వానికి కావాలి కానీ మరణించిన ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం ఉండే విధంగా పూడ్చడానికి కాల్చడానికి కిలోమీటర్ల దూరం చూసినా స్థలం కూడా ఉండని దుస్థితి మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది.మహబూబాబాద్ పట్టణంలో బస్టాండ్ సమీపంలో ఉన్న నిజాం చెరువు (నీలం చెరువు) శిఖం భూములలో తరతరాల నుండి వస్తున్న స్మశాన వాటిక మరియు ప్రజల అవసరాల నిమిత్తం కేటాయించిన నిజాం చెరువు ప్రక్కన నుండి బస్టాండ్ రైల్వే గేట్ కలిపే నెక్లెస్ రోడ్డు హైకోర్టు వెడల్పు తగ్గిస్తూ రిజిస్ట్రేషన్ భూములు కలిగిన వారికి ఇచ్చిన తీర్పు తో నెక్లెస్ రోడ్డు నిర్మాణం జరిగి సంవత్సరములు గడుస్తున్నా ప్రజలు వినియోగించుకోకుండా కొందరు భూ కబ్జాదారులు రెవిన్యూ రిజిస్ట్రేషన్ సంబంధిత అధికారులను తైలాలతో మచ్చిక చేసుకుని సుమారుగా 100 సంవత్సరం ల నుండి ఆస్తులు కనిపించే విధముగా నకిలీ పత్రాలు సృష్టించి నిజాం చెరువు రెండు భాగాలను వేరు చేసే విధముగా ప్రయాణించే నక్లెస్ రోడ్డు రాకపోకలను నిలిపివేసి తరతరాల నుండి స్మశాన వాటిక వినియోగంలో ఉన్న నిజాం చెరువు లోతట్టు ప్రాంతాన్ని కొందరు కబ్జాదారులు ప్లాట్స్ గా మార్చి అమ్మకం అమ్మడం జరుగుతుంది. మహబూబాబాద్ జిల్లా మొత్తం ఇదే పరిస్థితి, పట్టణంలో ప్రజలందరికీ అందుబాటు దూరంలో ఉన్న నిజాం చెరువు స్మశాన వాటిక, స్థానిక ప్రజలు అన్ని కుల మతస్తులు వినియోగించుకునే స్మశాన వాటికను పునరుద్ధరించి స్మశాన వాటిక సుందరీ కరణ పనులలో భాగంగా వేచి ఉండేందుకు షెడ్లు, దినకర్మలకు గదులు, నిద్రించే స్థలాలు, నీటి సరఫరా గదులు, విద్యుత్, భద్రత సిబ్బంది, ఎలక్ట్రానికల్ దహన కేంద్రం అమర్చి ప్రజలందరికీ స్మశాన వాటిక వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలందరూ అధికారులందరికీ విజ్ఞప్తిని తెలియపరుస్తూ, గతంలో నుండి ప్రభుత్వాలు స్మశాన వాటికల సుందరి కరుణ పనులకు కేటాయించి విడుదల చేసిన నిధులు స్థానిక అధికారులు కాసులకు కక్కుతులు పడుతూ వాటిని దుర్వినియోగపరిచారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తూ జిల్లా అధికార యంత్రాంగం ఆ యొక్క నిధుల జాబితా పున పరిశీలన చేసి స్మశాన వాటికల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని కోరుతూ,

## అంబర్పేట్ ఎస్ ఐ భాను ప్రకాష్ రెడ్డి అరెస్ట్



**హైదరాబాద్** అంబర్ పేట పోలీసు స్టేషన్ లో ఎస్సై గా పని చేస్తున్న భాను ప్రకాష్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. భాను ప్రకాష్ రెడ్డి బెట్టింగ్ అప్పులు తీర్చేందుకు రికవరీ సొత్తు కాజేసి తాకట్టు పెట్టిన విషయం తెలిసిందే. తన సర్వీస్ రివాల్వర్ ను ఎక్కడో పోగొట్టుకున్నాడు. ట్రైన్ లో ప్రయాణిస్తున్న సందర్భంలో రివాల్వర్ పోయిందని స్టేట్మెంట్ ఇచ్చాడు. ఎంత వెతికినా గన్ కనిపించలేదని చెప్పాడు. భాను ప్రకాష్ రెడ్డి ఏపీ లో గ్రూప్2 ఉద్యోగం పొందాడు. ఇక్కడ రిలీవ్ చేయాలని రిక్వెస్ట్ పెట్టుకున్నాడు.

## ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్)** ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీకి చెందిన చెన్ బసప్ప గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని శనివారం సాయంత్రం పటాన్చెరు లోని తన కార్యాలయంలో బసప్ప కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, నర్సింలు, రాజన్ సింగ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా అభివృద్ధి పనులు

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- క్యాసారం, లకడారంలలో 50 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్)** గ్రామాలు, పట్టణాలలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ.. శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు మండలం క్యాసారం గ్రామంలో 30 లక్షల రూపాయలతో చేపట్టనున్న కల్వర్టు నిర్మాణ పనులకు, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని లకడారం గ్రామంలో 20 లక్షల రూపాయల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో చేపటనున్న అంతర్గత మురుగునీటి కాలువలు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలోనూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ప్రభాకర్, రమేష్, లక్ష్మణ్, గోపాల్, క్యాసారం సర్పంచ్ సంగీత గోవర్ధన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఇరుసుమండలో పూర్తిగా

## ఆరిపోయిన బ్లోఅవుట్ మంటలు

**కోనసీమ** ఇరుసుమండలోని మోరి–5 డ్రిల్లింగ్ సైట్‌లో చోటుచేసుకున్న బ్లోఅవుట్ ఘటనలో మంటలు పూర్తిగా ఆరిపోయాయి. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణ బృందం శకలాలను పూర్తిగా తొలగించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చింది. వాటర్ అంబ్రెల్లా ద్వారా బావి పరిసరాలను శీతలీకరిస్తున్నారు. వెల్ క్యాపింగ్ పనులు ప్రారంభించేందుకు విపత్తు నివారణ బృందం సిద్ధమవుతోంది. బావి వద్ద అమర్చేందుకు అవసరమైన బ్లోఅవుట్ ప్రివెంటర్‌ను కూడా ఓఎన్జీసీ సిద్ధం చేసింది.

### విజయవాడ ఇంద్రకీలాద్రిపై

## భక్తులకు కరెంట్ షాక్

**విజయవాడ** ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో ఉద్రిక్తత నెలకొంది. ఉచిత ప్రసాద వితరణ కేంద్రం వద్ద భక్తులకు విద్యుత్ షాక్ తగలడంతో కలకలం రేగింది. ఈ ఘటనకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి తీవ్రతను గమనించిన ఆలయ అధికారులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేసి, ప్రసాద పంపిణీని తాత్కాలికంగా ఆపేశారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టి, మరమ్మతులు నిర్వహించిన అనంతరం పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపారు.

### ద్విచక్ర వాహనదారులపై

## పోలీసుల ప్రత్యేక డ్రైవ్



**ఏలూరు** జంగారెడ్డిగూడెంలో ద్విచక్ర వాహనదారుల పై పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్లు, హెల్మెట్లు లేని 50 వాహనదారులకు ఏ ఎస్ పి సుస్మిత రామనాథన్ పలు సూచనలు చేసారు. ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని,బండికి నంబర్ ప్లేట్ ,వాహన పత్రాలు కలిగి ఉండాలని హెచ్చరించారు. ప్రమాదాల నివారణకు సిబ్బంది చేస్తున్న కృషి ని అభినందించారు.

# ఫార్మర్ రిజిస్ట్రీతో రైతులకు లాభాలు

- 12వేల మంది రైతులకు 3 వేల 800 మంది రైతుల పేర్లు నమోదు
- అగ్రిస్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ పేరిట అమలు
- ఆధార్ తరహాలో ఫార్మర్ 11 అంకెలతో ఐడీ జారీ
- రైతు పూర్తి భూమి వివరాలు యాప్ లో నమోదు
- వ్యవసాయ కార్యాలయం, మీ సేవలో నమోదు ప్రక్రియ ప్రారంభం
- మీ పేర్లు నమోదు చేసుకోండి : వ్యవసాయ విస్తీర్ణ శాఖ అధికారులు సుమిత, తేజస్విని





**మేడ్చల్(ప్రశ్న న్యూస్)** వ్యవసాయ రంగంలో అన్నదాతల సంక్షేమం, సాగుకు పెట్టుబడి సాయం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయి. దీనిలో భాగంగా నిజమైన లబ్దిదారులకు మేలు జరిగేలా, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరించేందుకు రైతులకు ఆధార్ కార్డ్ తరహాలో ఒక యూనిక్ ఐడీని కేంద్రం జారీ చేస్తోంది. ఈ గుర్తింపు సంఖ్య ఇచ్చే ప్రక్రియ ఇప్పటికే ప్రారంమైంది. తాజాగా అగ్రిస్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ పేరిట ఈ నమోదు ప్రక్రియను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ మేరకు ప్రతీ సొంత భూమి గల రైతులు కేంద్ర ప్రభుత్వ పథకాలు, రాయితీలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేయించుకోవాల్సి ఉంటుందని మేడ్చల్ మండల వ్యవసాయ విస్తీర్ణ శాఖ అధికారులు తెలుపుతున్నారు. రిజిస్టర్ నమోదు ప్రక్రియ.. సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకి రైతులు చెప్పిన వివరాలను వారి సమక్షంలోనే వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రత్యేక యాప్ లో నమోదు చేస్తారు. వివరాలు ఎంటర్ చేయడం పూర్తయ్యాక ఆధార్ తో లింకైన రైతుల మొబైల్ నంబరుకు ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీని సిబ్బందికి తెలియజేస్తే నమోదు ప్రక్రియ పూర్తై రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారు. విశిష్ట గుర్తింపు సంఖ్యతో లాభాలు విశిష్ట సంఖ్య ద్వారా ప్రభుత్వ పథకాలకు అర్హులైన రైతుల గుర్తింపు సులభతరం కానుందని కేంద్రం చెబుతుంది. కేంద్రం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి, సాయిల్ హెల్త్ కార్డు, ఫసల్ బీమా యోజన వంటి పథకాలకు ఇది తప్పనిసరి. ముఖ్యంగా పీఎం కిసాన్ పథకానికి సంబంధించి విడతల వారి నిధుల విడుదలకు ఈ ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ప్రామాణికంగా తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేసింది. అందుకే భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది. రిజిస్టర్ నమోదు ఎక్కడ చేసుకోవాలి.. రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవడం కోసం ప్రస్తుతం వ్యవసాయ విస్తరణాధికారుల కార్యాలయాలకు, రైతు వేదిక వద్దకు వెళ్ళి నమోదు చేసుకోవాలని ఈ నమోదు ప్రక్రియను మీ సేవ కేంద్రాల్లో కూడా నమోదు చేసుకునే అవకాశం ఉందని అధికారులు తెలుపుతున్నారు. దానికి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకి లింక్ అయిన ఫోన్ నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు తెలిపారు.

### మండలంలో 12 వేల మంది రైతులకు 3 వేల 800 మంది రైతుల పేర్లు నమోదు :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న అనేక పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను మేడ్చల్ మండలంలో 12 వేల మంది రైతులు ఉండగా అందులో కేవలం 3 వేల 800ల మంది రైతులు మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ రిజిస్ట్రేషన్ చేయించుకోని రైతులకు ప్రభుత్వాల నుంచి వొచ్చే పథకాలు అందే అవకాశం ఉండకపోవొచ్చు. ఇప్పటికైనా రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు మీ మీ పరిధిలోని వ్యవసాయ విస్తీర్ణ శాఖ అధికారులైన సుమిత, తేజస్వినిలను మేడ్చల్ పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

### రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవాలి : వ్యవసాయ విస్తీర్ణ శాఖ అధికారిణి సుమిత

కేంద్ర ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం అమలు చేసిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ను రైతులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని మండల వ్యవసాయ విస్తీర్ణ శాఖ అధికారిణి సుమిత తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. ఈ రిజిస్ట్రేషన్ కు కావాల్సిన పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింకు ఉన్న ఫోన్ తీసుకోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం, రైతు వేదిక, రైతులకు అందుబాటులో ఉన్న మీసేవ కేంద్రంలో కూడ నమోదు చేసుకోవాలని తెలిపారు. భూములు వేరువేరు గ్రామాలలో ఉన్న ఒక్క ఐడీనే చేయించుకోవాలని రైతులకు సూచించారు.

# వైద్య విధాన ఫరిషత్ ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా వేతనాలు: మంత్రి దామోదర రాజనర్సింహా

- ఫలించిన తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, ప్రభుత్వ వైద్యుల సంఘం పోరాటాలు
- మంత్రి ప్రకటనతో నెరవేరబోతున్న టీజీ వివిపి ఉద్యోగుల చిరకాల ఆకాంక్ష - ఉద్యోగుల్లో వెళ్ళివిరుస్తున్న హర్షాతిరేకాలు





**హైదరాబాద్ (ప్రశ్నాన్యూస్)** తమ చిరకాల ఆకాంక్ష నెరవేరబోతున్న సమయంలో తెలంగాణ వైద్య విధానం పరిషత్ విభాగం ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వెల్లివిరుస్తున్నాయి. గత నాలుగు దశాబ్దాలుగా అంకుటిత దీక్షతో చేస్తున్న పోరాట ఫలాలు అందబోతున్నాయి. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో వైద్య విధాన పరిషత్తు ఏర్పాటు చేయడంతో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో పేద ప్రజలకు ఎంతో మెరుగైన సేవలు అందాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ ఈ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలు మాత్రం ట్రెజరీ ద్వారా కాకుండా గ్రాంట్ ద్వారా చెల్లిస్తుండంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమస్య తీవ్రత పై గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్స్ తో పాటు మరెన్నో సంఘాలు దీనిపై పోరాటాలు చేస్తు గత 2022లో వైద్య విధాన పరిషత్ విభాగంలో ఉన్న అన్ని సంఘాలు ఏకమై జేఏసీగా ఏర్పడి ప్రణాళిక బద్ధంగా సమస్య పరిష్కార దిశగా అడుగులు వేసింది. జేఏసీ ఏర్పాటులో కీలకపాత్ర వహించిన డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ రవుఫ్, సోమ మల్లన్న, మరియమ్మ, సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, యూనస్, పర్రబ్ కుమార్, క్రిస్టఫర్, ఆదిలక్ష్మి, పాండు, శైలజ, రామరావు, విజిత, భాగ్యమ్మ, వీరమ్మ, సంధ్య, వీరేష్ బాబు తో పాటు వివిధ సంఘాల నాయకులు కీలక పాత్ర వహించి వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల జేఏసీ ఏర్పాటుకు తమ తోడ్పాటు అందించారు. వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారించి 010 పద్దు కింద ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని ఎన్నోసార్లు గత ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళగా అప్పటి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుతో ప్రగతి భవన్ లోజరిపిన చర్చలతో కమిటీ వేయడం జరిగిందని, ఆ తర్వాత 2023 డిసెంబర్ 7న రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ప్రభుత్వం వైద్య విధాన పరిషత్ రద్దుతో పాటు వైద్య విధాన పరిషత్ క్యాడర్స్ స్ట్రెంత్ పై కమిటీ ఏర్పాటు చేసింది. దీనికి తోడు ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ కూడా ఇదే సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం, టీజీ వివిపి ఉద్యోగుల జేఏసీ నాయకులు ప్రభుత్వపై ఒత్తిడి పెంచడంతో స్పందించిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా తన క్యాంప్ ఆఫీస్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన టీజీ వివిపి ఉద్యోగుల జేఏసీ క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్ని, మాట్లాడుతు అతి త్వరలోనే వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు 010 పద్దు కింద ట్రెజరీ ద్వారా వేతనాలు అందిస్తామని ప్రకటించి జేఏసీ కోర్ కమిటీ నాయకులకు మిఠాయిలు తినిపించడంతో హర్షాతిరేకాలు వెళువిరిసాయి. ప్రభుత్వ నిర్ణయంతో త్వరలో దాదాపుగా 12,500 మంది వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా వేతనాలు అందనున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల జేఏసీ తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్, వైద్య విధాన వరిషత్ కమిషనర్, ఇతర అధికారులకు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు

# అధికార పార్టీపై ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఘాటు విమర్శలు

- ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం
- ఆకిటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న చామకూర మల్లారెడ్డి



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** రాష్ట్ర మాజీ కార్మిక శాఖ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అధికార పార్టీపై విమర్శలు గుప్పించారు. అధికార పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే మర్చిపోయిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం మేడ్చల్ జిహెచ్ఎంసి పరిధిలోని కేఎల్ఆర్ వెంచర్ లో బీఆర్ఎస్ పార్టీ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఆకిటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీకి మాజీ కార్మిక శాఖ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి పాలకులు రాజకీయ లాభాలకే పరిమితమవుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు నిత్యం విద్యుత్ కోతలు, తాగునీటి ఎద్దడి వంటి కనీస వసతులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా ప్రజలు సమస్యల మధ్య జీవిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మల్లారెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా వ్యాపార రంగం, పరిశ్రమలు, రియల్ ఎస్టేట్ రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. పెట్టుబడిదారుల్లో నమ్మకం కోల్పోయిందని, దీని ప్రభావం ఉపాధి అవకాశాలపై పడుతోందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత పదేళ్లుగా రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని గుర్తు చేశారు. ఆడపడుచులకు ఆర్థిక భద్రత, గౌరవం కల్పించే విధంగా పథకాలు రూపొందించి అమలు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి దిశగా దూసుకెళ్లిందన్నారు.

### మల్లారెడ్డి విద్యాసంస్థల పేరిట ఉచిత విద్య, వైద్యం :

మల్లారెడ్డి విద్యాసంస్థల ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్యం, భోజన వసతి, నాణ్యమైన ఉన్నత విద్య అందిస్తున్నామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, ప్రజాసేవే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రానున్న పురకపాలక సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, తగిన సమయంలో సరైన తీర్పు ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వీర్లపల్లి రాజమల్లారెడ్డి, భాస్కర్ యాదవ్, దయానంద్ యాదవ్, బాబు యాదవ్, విట్టల్, వెంకటేష్, సద్ది నిషిత రెడ్డి, అరుణ, రజిత, లత, భవాని తదితరులు పాల్గొన్నారు.



# అల్లుడు వస్తున్నాడు...

గౌరవపురం జమిందార్ గోపరాజు మనవడు రాజు పాత్రలో ఈ సంక్రాంతికి నవ్వులు పంచేందుకు సిద్ధమయ్యారు నవీన్ పొలిశెట్టి. ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన 'అనగనగా ఒక రాజు' ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. మారి దర్శకత్వంలో... సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది. మీనాక్షి చౌదరి కథానాయిక. గురువారం హైదరాబాద్‌లో ట్రైలర్ ఆవిష్కరణ వేడుక జరిగింది. నాగార్జున వాయిస్ ఓవర్‌తో సాగే ఈ ట్రైలర్‌లో 'పండగకు అల్లుడు వస్తున్నాడు... రెడీగా ఉండండి మరీ', 'ప్రశాంతంగా ఉన్నోడిని... ప్రశాంత్ నీల్ జోన్‌లోకి తీసుకొచ్చారు కదరా....', 'రాజుగాడి పెళ్లి ఏడు తరాలు అటు... ఏడు తరాలు ఇటు గుర్తుండిపోతుంది' అంటూ నవీన్ పొలిశెట్టి చేసిన అల్లరి ఆకట్టుకుంది.వేడుకను ఉద్దేశించి నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ "ఈ సంక్రాంతికి కుటుంబమంతా కలిసి ఆస్వాదించేలా ఈ సినిమాని రూపొందించాం. ఆరంభం నుంచి చివరివరకూ సన్నివేశాలు వినోదం పంచుతాయి. అదే సమయంలో బలమైన భావోద్వేగాలూ ఉంటాయి. దర్శకుడు మారి తొలి సినిమా ఇది. చాలా బాగా తెరకెక్కించాడు. మా కథకు, రచనకు కావల్సినంత సమయం ఇచ్చారు నిర్మాతలు. మీనాక్షి తన నటనతో మరోసారి అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఈ పండగకు చాలా సినిమాలొస్తున్నాయి. నా అభిమాన హీరోల సినిమాలన్నీ ఒకేసారి విడుదలవుతున్న ఈ సంక్రాంతి నాకు చాలా ప్రత్యేకం. ప్రభాస్ అన్న సినిమాతో మొదలుపెట్టి, చిరంజీవి, రవితేజ... అందరి సినిమాలూ విజయవంతం కావాలని కోరుకుంటున్నా. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ', 'జాతిరత్నాలు', 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి'... ఇలా వరుస హిట్స్ ఇచ్చిన తర్వాత, ఆ వెంటనే సినిమా చేయలేకపోయా. నాకు ప్రమాదం జరగడమే కారణం. అయితే ఈ విరామానికి తగ్గట్టుగా, రెట్టింపు వినోదంతో 'అనగనగా ఒక రాజు' సినిమా వస్తుంది" అన్నారు.మీనాక్షి చౌదరి మాట్లాడుతూ "ఇందులో నేను చారులత అనే యువతి పాత్రని పోషించా. నా మనసుకు దగ్గరైన పాత్ర. పక్కా పైసా వసూల్ సినిమా ఇది" అన్నారు. దర్శకుడు మారి మాట్లాడుతూ "సంక్రాంతి పండగకు తగ్గ మంచి వినోదభరిత చిత్రమిది. నవీన్ పొలిశెట్టిని కొత్తగా చూస్తారు. ఆయన ప్రతి సన్నివేశం వంద శాతం పండాలని, ఎక్కడా రాజీపడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. నవీన్, మీనాక్షి మధ్య కెమిస్ట్రీ చాలా బాగుంటుంది" అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "రెండు గంటలపాటు నవీన్ శైలిలో నవ్వించే చిత్రమిది. చివరి 15 నిమిషాలు మినహా, ఆరంభం నుంచి పంచ్‌లు పేలుతూనే ఉంటాయి" అన్నారు.

# సంక్రాంతికి వచ్చే ప్రతి సినిమా ఆడాలి

అగ్రకథానాయకులు చిరంజీవి, వెంకటేష్ 'మన శంకర వర ప్రసాద్ గారు'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకుడు. నయనతార కథనాయికగా నటిస్తుండగా, అర్చన సమర్పిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా ఈనెల 12న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. చిరంజీవి మాట్లాడుతూ,'ఈ సంక్రాంతి కేవలం 'శంకర వరప్రసాద్'దే కాదు.. మొత్తం తెలుగు సినిమా పరిశ్రమది అవ్వాలని కోరుకుంటున్నాను.ప్రభాస్ 'రాజాసాబ్', నా తమ్ముడు రవితేజ సినిమా, మా ఇంట్లో చిన్నప్పుడు నుంచి సరదాగా తిరుగుతూ పెరిగిన శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారి', నన్ను గురువుగా భావిస్తూ నా శిష్యుడుగా ఉన్న నవీన్ సినిమా..అన్ని సినిమాలు ఈ సంక్రాంతికి సూపర్ హిట్ అవ్వాలని, తెలుగు చిత్ర పరిశ్రమ సుభిక్షంగా ఉండాలని ఆశిస్తున్నాను. ప్రతి సినిమా పర్ఫెక్ట్ సంక్రాంతికి వచ్చే సినిమా, నచ్చే సినిమా' అని చిరంజీవి అన్నారు. 'చిరంజీవితో వర్క్ చేయడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. ఇద్దరం రాఫ్ఫాడాం. రచ్చ రచ్చే. నేను మా తమ్ముళ్ళు పవన్ కళ్యాణ్‌తో మహేష్‌తో మల్టీ స్టార్స్ చేశాను.



ఇప్పుడు అన్నయ్యతో చేశాను. సౌండ్ ఇంకా గట్టిగా ఉండాలి. ఇదే సంక్రాంతి స్పిరిట్. అనిల్‌తో నాది వండర్ఫుల్ కాంబినేషన్. అన్ని సినిమాలు మీరు సూపర్ హిట్ చేశారు' అని వెంకటేష్ చెప్పారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ,'ఇది నాకు తొమ్మిదో సినిమా. చిరంజీవితో చేయడం చాలా ఆనందంగా ఉంది.చిరంజీవి, వెంకటేష్ కాంబినేషన్‌ని మీరందరూ చాలా ఎంజాయ్ చేస్తారు. వెంకీ గౌడగా కర్ణాటక బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నారు. చిరంజీవి, వెంకటేష్‌ని ఒకే ఫ్రేమ్‌లో చూడాలని ఎన్నో ఏళ్ల కల నాది. అది నాకు కుదిరింది. అది నా అదృష్టంగా భావిస్తున్నాను. తెలుగు ప్రేక్షకులకు ఒక కన్నుల విందు ఇవ్వాలనేది వాళ్ళిద్దరూ కలిసి తీసుకున్న నిర్ణయం అది. తెలుగు సినిమా చరిత్రలో వారి కాంబినేషన్ మెమొరబుల్‌గా మిగిలిపోతుంది' అని తెలిపారు. ప్రొడ్యూసర్ సుస్మిత కొణిదెల మాట్లాడుతూ,'డాడీ, వెంకటేష్ రాగానే ఈ వైబంతా మారిపోయింది. ఈ సినిమా నా జీవితంలో బిగ్ మైల్స్టోన్ ప్రాజెక్ట్. ఈ సినిమా మెగా ఫ్యాన్స్‌కి నాకు మరింత దగ్గర అయ్యేలా చేసింది' అని అన్నారు. 'ఏ ప్రొడ్యూసర్‌కైనా ఒక స్టార్ హీరోతో చేయడమే అదృష్టం. అలాంటిది నాకు మా అనిల్ ద్వారా ఇద్దరు స్టార్స్‌తో చేసే అవకాశం దొరికింది. గత సంక్రాంతికి అనిల్ బాక్సాఫీస్‌ని ఎలా షేక్ చేశారో మీరందరూ చూశారు. ఈ సినిమాతో మొత్తం అదిరిపోద్ది. సినిమా మీద చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం' అని ప్రొడ్యూసర్ సాహు గారపాటి చెప్పారు.

# దేఖో విష్ణు విన్యాసం'

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు 'విష్ణు విన్యాసం' అనే యూనిక్ ప్రాజెక్ట్‌తో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు యదునాథ్ మారుతి రావు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు.జి నిర్మించిన ఈ చిత్రాన్ని హేమ, షాలిని సమర్పిస్తున్నారు. సుబ్రహ్మణ్యం నాయుడు.జి, రామచారి.ఎం సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన లభించింది. తాజాగా చిత్ర బృం దం మ్యూజికల్ జర్నీని ప్రారంభించింది. ఫస్ట్ సింగిల్ 'దేఖో విష్ణు విన్యాసం'ను విడుదల చేశారు. ఈ సరదా పాట కథానాయకుడికి జ్యోతిష్యంపై ఉన్న పిచ్చిని చూపిస్తోంది. రధన్ అందించిన మ్యూజిక్, రామజోగయ్య శాస్త్రి చమత్కారమైన సాహిత్యం, శ్రీకృష్ణ పవర్‌ఫుల్ గాత్రం ఈ పాటను మూఢనమ్మకాలపై ఒక సరదా వేడుకగా మార్చా యి. నయన సారిక కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, మురళి శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# ఆసక్తికరంగా 'మా ఇంటి బంగారం' టీజర్ ట్రైలర్

గత కొంతకాలంగా విభిన్నమైన కథాంశాలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్న స్టార్ హీరోయిన్ సమంత, మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో మన ముందుకు రాబోతున్నారు. నందిని రెడ్డి దర్శకత్వంలో ఆమె నటిస్తున్న తాజా చిత్రం 'మా ఇంటి బంగారం'. ఈ సినిమాకు సంబంధించిన టీజర్ ట్రైలర్ తాజాగా విడుదలై, సోషల్ మీడియాలో భారీ అంచనాలను పెంచుతోంది. 1980ల నాటి క్రైమ్ థ్రిల్లర్‌ఈ సినిమా ప్రధానంగా 1980ల నేపథ్యంలో సాగే ఒక ఉత్కంఠభరితమైన క్రైమ్ థ్రిల్లర్ అని ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. ఆ కాలం నాటి వాతావరణం, కాస్ట్యూమ్స్ మరియు సినిమాటోగ్రఫీ ప్రేక్షకులను ఆ పాత రోజుల్లోకి తీసుకెళ్లేలా ఉన్నాయి.సమంత సరికొత్త అవతారంట్రైలర్‌లో సమంత పాత్ర రెండు భిన్నమైన కోణాల్లో కనిపిస్తోంది. ఒక పక్క చాలా సాధారణమైన, అమాయకమైన గృహిణిలా కనిపిస్తూనే.. మరో పక్క శత్రువులను ఊచకోత కోసే పవర్ ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌లలో అదరగొట్టారు. "మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది" అంటూ ఆమె చెప్పే డైలాగ్ సినిమాలో ఆమె పాత్రకున్న లోతును సూచిస్తోంది.ఆకట్టుకుంటున్న తారాగణందర్శకురాలు నందిని రెడ్డి, సమంత కాంబినేషన్లో గతంలో వచ్చిన 'ఓ బేబీ' ఎంతటి విజయాన్ని అందుకుందో అందరికీ తెలిసిందే. వీరిద్దరి కలయికలో వస్తున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఇందులో బాలీవుడ్ విలక్షణ నటుడు గుల్షన్ దేవయ్య కీలక పాత్రలో నటిస్తుండటం సినిమాకు మరో పెద్ద బలం. మొత్తానికి 'మా ఇంటి బంగారం' టీజర్ చూస్తుంటే, సమంత తన కెరీర్‌లో మరో వైవిధ్యమైన పాత్రతో బాక్సాఫీస్ వద్ద సందడి చేయబోతున్నట్లు కనిపిస్తోంది. యాక్షన్ మరియు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఇష్టపడే ప్రేక్షకులకు ఈ సినిమా పండగే అని చెప్పాలి. ఇందులో సమంతతో పాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలకపాత్రలో నటిస్తున్నారు.







# కాంతార-1, మహావతార్ నరసింహ మరో ముందడుగు




ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ (ఊనీఎఎజీశ్రీవ ఈతిశ్రీఎబ) మరోసారి అంతర్జాతీయ స్థాయిలో వార్తల్లో నిలిచింది. వారు నిర్మించిన రెండు ప్రతిష్ఠాత్మక చిత్రాలు 'కాంతార చాప్టర్ 1', 'మహావతార్ నరసింహ' 98వ ఆస్కార్ (ాబఇజీతీ) అవార్డుల (ాబఇజీతీబ 2026) రేసులో జనరల్ ఎంట్రీ విభాగంలో చోటు దక్కించుకున్నాయి. 'మహావతార్ నరసింహ' ప్రత్యేకతఇది భారతదేశం నుండి ఃవబబి ఽనితిఎజీబివట ఈవజీబిబీతీవ ఈతిశ్రీఎ విభాగంలో పోటీ పడుతున్న అత్యంత శక్తివంతమైన చిత్రం. ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద రూ. 300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, ఇండియాలోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన యానిమేషన్ చిత్రంగా రికార్డు సృష్టించింది. హాలీవుడ్ చిత్రాలైన 'జూటోపియా 2', 'ఎలియో' వంటి చిత్రాలతో ఇది పోటీ పడుతుండటం విశేషం.'కాంతార చాప్టర్ 1' ప్రభంజనంరిషబ్ శెట్టి దర్శకత్వంలో వచ్చిన 'కాంతార'కు ప్రీక్వెల్‌గా తెరకెక్కిన ఈ చిత్రం, తన సాంస్కృతిక, ఆధ్యాత్మిక నేపథ్యంతో అంతర్జాతీయ జ్యూరీని ఆకట్టుకునే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. హోంబలే ఫిల్మ్స్ ఒకేసారి రెండు చిత్రాలను ఆస్కార్ బరిలో నిలపడం భారతీయ సినిమా గర్వించదగ్గ విషయం.

# ఫాంటసీ కామెడీ నేపథ్యంలో 'రాకాస'

హైదరాబాద్ 'కుర్రోళ్ళు' వంటి విజయవంతమైన చిత్రం తరువాత నటి, నిర్మాత నిహారిక నిర్మిస్తున్న చిత్రానికి 'రాకాస' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. జీ స్టూడియోస్ సమర్పణలో నిహారిక తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై ఉమేష్‌కుమార్ బన్సాల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మానస శర్మ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో సంగీత్‌శోభన్ కథానాయకుడిగా నటిస్తున్నారు. టైటిల్ ఖరారు చేసిన సందర్భంగా నిర్మాతలు నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ మాట్లాడుతూ,'సంగీత్ శోభన్‌ను హీరోగా పరిచయం చేస్తూ మేం స్టార్ట్ చేసిన సినిమాకు 'రాకాస' అనే టైటిల్‌ని ఫిక్స్ చేశాం. ఇదొక ఫాంటసీ కామెడీ మూవీ. నయన్ సారిక కథానాయికగా నటిస్తోంది.ఒక సాంగ్, నాలుగు రోజుల టాకీ పార్ట్ చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉంది. త్వరలోనే దాన్ని కంప్లీట్ చేస్తాం. సమ్మర్ సందర్భంగా ఏప్రిల్ 3న ఈ మూవీని రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నాం' అని అన్నారు. వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ళభరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను, సుక్వీందర్ సింగ్, అన్నపూర్ణ, అమన్, అనూప్‌సింగ్ ఠాకూర్, రమణ భార్గవ్, వాసు ఇంటూరి తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి నిర్మాతలు : నిహారిక కొణిదెల, ఉమేష్‌కుమార్ బన్సాల్, కథ, స్క్రీన్‌ప్లే,మాటలు, దర్శకత్వం : మానస శర్మ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : మన్యం రమేష్, ఆడిషనల్ స్క్రీన్‌ప్లే : మహేష్ ముప్పాల, సంగీతం: అనుదీప్ దేవ్, సినిమాటోగ్రాఫర్ : రాజు ఎదురోలు, యాక్షన్ కొరియోగ్రఫీ : విజయ్, ఎడిటింగ్ :అన్వర్ అలీ, ప్రొడక్షన్ డిజైనర్ : రామాంజనేయులు, ఆర్ట్ డైరెక్టర్ : పుల్ల విష్ణువర్ధన్, కాస్ట్యూమ్స్ డిజైనర్ : సంధ్య సబ్బవరపు.



# 'జన నాయగన్'కు గ్రీన్ సిగ్నల్..




హైదరాబాద్: దళపతి విజయ్ హీరోగా నటించిన 'జన నాయగన్' సినిమా విషయంలో మద్రాస్ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. సినిమా నిర్మాతల పక్షాన తీర్పు వెలువడింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి సర్టిఫికెట్ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి జస్టిస్ పీ.టి. ఆశా, రెండు వర్గాల వాదనలు విన్న తర్వాత ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ తీర్పుతో సినిమా విడుదలకు అడ్డుగా ఉన్న ప్రధాన సమస్య తొలగిపోయింది. సెన్సార్ బోర్డు సభ్యుల్లో ఒకరు చేసిన ఫిర్యాదు తరువాత వచ్చిన ఆలోచనలా ఉందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఇలాంటి ఫిర్యాదులను అనుమతిస్తే అది ప్రమాదకరమైన ఉదాహరణగా మారుతుందని, సెన్సార్ ప్రక్రియలో స్థిరత్వం, బాధ్యత చాలా అవసరమని కోర్టు స్పష్టం చేసింది.సినిమాలోని కొన్ని అంశాలపై ఒక అఃఈఅ సభ్యుడు అభ్యంతరం తెలపడంతో, సర్టిఫికెట్ సమయానికి జారీ కాలేదు. దీంతో సినిమా విడుదల వాయిదా పడింది. అప్పటికే భారత్‌తో పాటు విదేశాల్లో అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ కావడం వల్ల నిర్మాతలు కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది.

# ఊరెళ్తున్నారా... ఇల్లు జాగ్రత్త

- సంక్రాంతికి ఊళ్లకు వెళ్లేందుకు సిద్ధమైన పట్టణ వాసులు - పండుగ వేళ దొంగతనాలు జరిగే ఆస్కారం
- కనీస జాగత్రలు తీసుకోకుంటే ఇల్లు గుల్లే - పండుగ వేళ చోరీల కట్టడికి పోలీసుల నిఘా
- ఊళ్లకు వెళ్లే వారు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచన - ఇంటి చుట్టూ సీసీ కెమెరాలు ఉండేలా జాగ్రత్తపడాలి
- ప్రధాన ద్వారానికి స్ట్రాంగ్ లాక్ ను అమర్చుకోవాలి - అనుమానితుల కదలికలపై సమాచారం అందించాలి





**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మూడురోజులపాటు జరిగే పండగ సంక్రాంతి... ఈ పండుగకు మెజార్టీ ప్రజలు తమతమ సొంత ప్రాంతాలకు తరలివెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. సెలవులు కూడా రానున్న నేపథ్యంలో ఇళ్లకు తాళంవేసి ఊరికి వెళ్తారు. ఊరికి వెళ్లే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు పదేపదే చెబుతున్నా చాలామంది పట్టించుకోని పరిస్థితులు నెలకొన్నాయి. ఊరికి వెళ్లేప్పుడు కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడంతో దొంగలకు కలిసి వస్తోంది. ఇంట్లో ఎవరూ లేరనే విషయాన్ని దొంగలు ఇట్టే పసిగట్టి దొంగతనాలకు పాల్పడుతున్నారు. పండగల నేపథ్యంలో ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయి. ఉద్యోగ, వ్యాపారరిత్యా నగరంలో స్థిరపడిన వారంత పల్లెలకు పయనమవుతుంటారు. ఇదే అదునుగా భావించే దొంగలు దోపిడీలకు పాల్పడుతున్నారు. సంక్రాంతికి ఊరెళ్లేవారంతా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. కొన్ని జాగ్రత్తలు పాటించడం వల్ల, దొంగతనాలు జరిగే అవకాశం ఉండదని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

### సరైన జాగ్రత్తలు..

మీ ఇంటి దగ్గరలో మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్లకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పడం మంచిది. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కార్లల్లో పెట్టొద్దు. ద్విచక్ర వాహనాలు, కార్లను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి. బీరువా తాళాలను ఇంట్లో ఎట్టి పరిస్థితుల్లో పెట్టకుండా ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ తప్పనిసరిగా వేయాలి. ఇంట్లో ఎవరు లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, దినపత్రికలను, పాలప్యాకెట్లు జమ అవ్వకుండా చూసుకోవాలి. ఊరికి వెళ్లే వాళ్లు పాలు, న్యూస్ వేయకూడదని ముందుగానే వారికి సమాచారం ఇవ్వాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకపోవడం మంచిది. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్లాక్ వేయాలి. ఇంటి డోర్కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం చాలా సురక్షితం. మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఆన్లైన్లో ఎప్పటికప్పుడు చూసుకుంటూ వుండాలి. మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు,

### జీరో క్రైమ్ రేట్ దిశగా..

సంక్రాంతికి చోరీలు జరగకుండా చెక్ పెట్టేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఎక్కడా దొంగతనాలు జరగకుండా ప్రత్యేక టీంలను సిద్ధం చేశారు. ఇప్పటికే దొంగతనాలు చేపట్టేవారి వివరాలను సేకరించి, వారంతా ఎక్కడెక్కడా ఉన్నారు?.. ఏం చేస్తున్నారనే విషయాలపై ఆరా తీస్తున్నారు. వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. దొంగతనాల సంఖ్యను చాలా వరకు తగ్గించేందుకు పోలీసులు తమవంతు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇందుకు ఇళ్ల యజమానులు కూడా తమవంతు సహకారాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### అనుమానితుల కదలికలపై సమాచారం అందించాలి..

ఇంటి లోపల సీసీ కెమెరాలు అమర్చుకొని డీవీఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలి. హెూమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్ చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసి టీవీలు ఆన్లైన్ మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. సొంత ఇల్లు అయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది. ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సర్లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట



మోషన్సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటు కు సహకరించాలి.

### జాగ్రత్తలు తీసుకోవాలి : రవి, కూకట్ పల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్

సంక్రాంతి పండుగకు ఇళ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. ఉదయం సమయంలో పేపర్, ఖాళీ సంచులు, పూల మొక్కలు, హరెక్మాల్ వస్తువులను విక్రయించే వారిపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకోవాలి. ఖరీదైన వస్తువులు జాగ్రత్తగా బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలి. వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకుని ఇంటికి వచ్చేలా ప్రణాళిక రూపొందించుకుని వెళ్లాలి. ఎలాంటి అనుమానితులు కనిపించిన 100 నంబర్ కు సమాచారం ఇవ్వండి.

## ఆనందాన్నిచ్చే సంక్రాంతి పండుగల్లో

# అజాగ్రత్త వద్దు: డిఎస్పీ నాగేంద్ర చారి

- చైనా మాంజాతో గాలిపటాలు ఎగరవేస్తున్నారా
- పోలీసుల స్ట్రాంగ్ వార్నింగ్



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) సంక్రాంతి పండుగ వేళ చైనీస్ మాంజా అమ్మకాలు, నిల్వ, రవాణా, వాడకంపై డిఎస్పి నాగేంద్ర చారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 ప్రకారం దీనిపై పూర్తి నిషేధం ఉందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇది ఎంతో ప్రమాదకరం ప్రజలు, పిల్లలు వీటికి దూరంగా ఉండాలి అని తెలిపారు.ఆనందాన్నిచ్చే ఈ వేడుకల్లో అజాగ్రత్త వల్ల మనుషులకు, మూగజీవాలకు నష్టం జరగకుండా చూడాలని డిఎస్పీ నాగేంద్ర చారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైన మాంజా వంటి ప్రమాదకరమైన దారాలను నివారించి, పర్యావరణ హితమైన దారాలను వాడటం మంచిదని అలాగే గాలిపటాలు ఎగురవేసేటప్పుడు మేడలు, బంగ్లా అంచుల వద్ద చాలా జాగ్రత్తగా ఉండాలి. వందల ఏళ్ల చరిత్ర కలిగిన గాలిపటాల పండగ మన వారసత్వ సంపదకు ప్రతీక. ఆకాశంలో పోటీ పడే పతంగులలాగే మన జీవితాలు కూడా ఉన్నత శిఖరాలకు చేరాలని ఈ పండగ మనకు సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ రాహుల్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాగృతి ఔట్ సోర్సింగ్ అధ్యయన కమిటీలో అయిలి కవిత



**ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ జాగృతి సంస్థ రాష్ట్రంలో త్వరలో ఒక రాజకీయ శక్తిగా రూపాంతరం చెందే క్రమంలో ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీలో ఐలి కవితకు ఔట్సోర్సింగ్ అధ్యాయ కమిటీ లో స్థానం కల్పించారు. ఔట్ సోర్సింగ్ అధ్యయన కమిటీ ద్వారా రాష్ట్రంలో ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు సమగ్ర అధ్యయనం చేసి పరిష్కారాలను చూపేలా కమిటీ ప్రధాన లక్ష్యంగా ఉండనుంది. ఆయిలి కవిత గతంలో తెలంగాణ విద్యావాలంటీర్ల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేసిన అనుభవంతో ఈ కమిటీ లో చోటు కల్పించారు . ఈ కమిటీ నేతృత్వంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత ,జీతాల పెంపు, ఇన్సూరెన్స్ ,మహిళ ఉద్యోగుల సమస్యలు మొదలగు అంశాలపై సుదీర్ఘ అధ్యయనం చేయనుంది మేనిఫెస్టో లో ప్రాధాన్యత క్రమంగా వీరి సమస్యల పరిష్కార దిశగా చేర్చనున్నారు. ఆయిలి కవిత తో పాటు తోటి కమిటీ నెంబర్లు అయిన నలమాస శ్రీకాంత్ గౌడ్ తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి, వీరన్న కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, ఐదా ప్రశాంత్ లతో కమిటీ కొనసాగనుంది ఈ నియామకం పట్ల వారు తెలంగాణ జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అయిలి కవిత మాట్లాడుతూ తమ నాయకురాలు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## ప్రాచీన కాలం నుంచి

# భారత భూమిలో గాలిపటం

- చైనాలో రెండు వేల సంవత్సరాల చరిత్ర



**(దుర్గం విజయ్ బాబు-- ప్రశ్న న్యూస్ బ్యూరో)** గాలిపటాలు ఎగరవేయడం వెనుక కొన్ని నమ్మకాలు, మరికొన్ని కథలు ప్రచారంలో ఉన్నాయి. పురాణాల ప్రకారం రాముడు మకర సంక్రాంతి రోజున గాలి పటాన్ని ఎగురవేశాడని చెబుతారు. రాముడు ఎగరేసిన గాలిపటం కాస్త ఇంద్రలోకానికి చేరిందట. ఇక అప్పటి నుంచి ప్రతి ఏడాది సంక్రాంతికి పతంగులు ఎగురవేయడం అనవాయితీ అయిందంటారు. గాలిపటాలు ఎగరవేయడం వెనుక కొన్ని నమ్మకాలు, మరికొన్ని కథలు ప్రచారంలో ఉన్నాయి. పురాణాల ప్రకారం రాముడు మకర సంక్రాంతి రోజున గాలి పటాన్ని ఎగురవేశాడని చెబుతారు. రాముడు ఎగరేసిన గాలిపటం కాస్త ఇంద్రలోకానికి చేరిందట. ఇక అప్పటి నుంచి ప్రతి ఏడాది సంక్రాంతికి పతంగులు ఎగురవేయడం అనవాయితీ అయిందంటారు.సంక్రాంతికి విపరీతమైన చలి ఉంటుంది. ఈ సమయంలో పొద్దున్నే పతంగులు ఎగురవేయడం వల్ల సూర్య కిరణాలు శరీరాన్ని తాకుతాయి. వీటి వల్ల వ్యాధులు దరి చేరవు. చలి కాలంలో జలుబు, దగ్గు వంటివి వస్తుంటాయి. కాబట్టి సంక్రాంతి వేళ పొద్దున, సాయంత్రం గాలిపటాలను ఎగురవేసేటప్పుడు సూర్య కిరణాలు శరీరానికి మంచి ఔషధంగా పని చేస్తాయని చెబుతున్నారు.జనవరిమాసంలో సూర్యుడు ధనూరాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. ఈ సమయంలో ఉత్తరాయణ పుణ్యకాలం మొదలవుతుంది. ఇది వసంత ఆగమనాన్ని సూచిస్తుంది. అందుకే ఈ పండగను శ్రేష్ఠమైనదిగా భావిస్తారు తెలుగువారు. భోగి, మకర సంక్రాంతి, కనుమగా విభజించి మూడు రోజులూ ప్రత్యేక వేడుకలు జరుపుకుంటారు. వీటిలో మకర సంక్రాంతిని ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడికి అంకితం చేస్తూ ఆయా సంప్రదాయాలు పాటిస్తారు. సంక్రాంతి పండుగ సందర్భంగా తెల్లవారుజాము నుంచే ఆకాశంలో రంగురంగుల గాలిపటాలు ఎగరేస్తుంటారు. ఇలా చేయడానికి కారణమేంటంటే సాధారణంగా చలికాలంలో క్రిములు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయి. ప్రతి ఒక్కరూ ఇంట్లోనే ఉండటం వల్ల ఎండ పొడ తగలక జలుబు, జ్వరం వస్తుంటాయి. లేలేత సూర్యకిరణాలు శరీరాన్ని తాకితే డి- విటమిన్ ఉత్పత్తి అయ్యి సహజంగానే బ్యాక్టీరియా నశిస్తుంది. రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

### చైనాలో వేల సంవత్సరాల చరిత్ర

చైనాలో గాలిపటాల వాడకం గురించి మొట్టమొదటిగా నమోదైన కథ ఏమిటంటే, ఝౌ రాజవంశం కాలంలో నగరాల మధ్య దూరాన్ని కొలవడానికి క్రీస్తుపూర్వం 549లో చైనా తత్వవేత్తలు మో డి మరియు లు బావు పట్టు మరియు వెదురుతో గాలిపటాలను నిర్మించారు. 5వ శతాబ్దం సి ఈ లో గాలిపటాలు సాధారణంగా ఉపయోగించబడ్డాయి.

## ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసిన పటాన్‌చెరు తహసిల్దార్ హరిబాబు



**పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్)** పటాన్‌చెరు మండల తహసిల్దారుగా బదిలీపై వచ్చిన హరిబాబు శనివారం సాయంత్రం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ.. వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.

## యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

- .ముఖ్య అతిథులుగా పాల్గొన్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ రమాదేవి దంపతులు



**పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్)** జెపి కాలనీలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి ఆలయ ప్రాంగణంలో యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి ఆలయ ధర్మకర్త మెట్టు రమాదేవి కుమార్ యాదవ్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు తమ కళా ప్రతిభను ప్రదర్శించి కార్యక్రమాన్ని రంగులమయం చేశారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ దంపతులు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, మన సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని అన్నారు. మహిళలలోని ప్రతిభను వెలికి తీసే వేదికలుగా ముగ్గుల పోటీలు నిలుస్తాయని, యువజన వికాస్ సమతి చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన వికాస్ సమతి అధ్యక్షులు విజయ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి విజయ్ గౌడ్, ట్రెజరర్ షణ్ముఖ ఉపాధ్యక్షులు వెంకటేశం గౌడ్ కార్యవర్గ సభ్యులు సంతోష్, సురేష్,సత్యనారాయణ, అజ్జు అజ్మత్,సూర్య,మెట్టు కళ్యాణ యాదవ్, అఫ్జల్ ,ఉమ, కాలనీ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారెడ్డిపేటను జీహెచ్‌ఎంసీ డివిజన్‌గా ప్రకటించాలి

- అఖిలపక్ష నాయకుల రిలే నిరాహార దీక్షలు
- .పార్టీలకు అతీతంగా నియోజకవర్గ ప్రజాప్రతినిధుల మద్దతు




**అమీన్‌పూర్(ప్రశ్న న్యూస్)** పరిపాలన వికేంద్రీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నూతన డివిజన్ల విభజనలో అమీన్‌పూర్ మున్సిపాలిటీకి తీవ్ర అన్యాయం జరిగిందని అఖిలపక్ష బృందం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు పాల్గొని పూర్తి మద్దతు ప్రకటించారు.సుమారు 1లక్షా ఇరవై వేల ఓటర్లు కలిగిన అమీన్‌పూర్ మున్సిపాలిటీలో కేవలం రెండు డివిజన్లు మాత్రమే కేటాయించడం సమంజసం కాదని జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఇతర ప్రాంతాల్లో 20 వేల ఓటర్లు ఉన్న చోట కూడా ఒక డివిజన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఇక్కడ లక్షకు పైగా జనాభా ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని రిలే నిరాహార దీక్ష చేపట్టిన అఖిలపక్ష నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు? అమీన్‌పూర్ మండల పరిధిలోని పాత గ్రామాలన్నింటినీ కలుపుతూ, కిష్టారెడ్డిపేటను కేంద్రంగా చేసుకొని వెంటనే నూతన డివిజన్ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించి కిష్టారెడ్డిపేట డివిజన్ ప్రకటించకపోతే, రాబోయే రోజుల్లో అఖిల పక్ష నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.పరిపాలన సౌలభ్యం పేరుతో ప్రజలకు అన్యాయం చేయవద్దని, డివిజన్ల ఏర్పాటులో సమన్యాయం పాటించాలని అఖిలపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## స్వర్ణాంధ్ర కాలేజీలో

# సంక్రాతి సంబరాలు

**నరసాపురం** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం సీతారామపురం గ్రామంలోని స్థానిక స్వర్ణాంధ్ర కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)కళాశాలలోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ (ఎఐఓఎ) మరియు సి ఎస్ సి (బి.ఎస్ )విభాగం ఆధ్వర్యంలో సంక్రాతి పండగను పురస్కరించుకొని సంక్రాతి సంబరాలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో ముగ్గులు పోటీలు, భోగి మంటలు, గంగిరెద్దుల ప్రదర్శన, హరిదాసు, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత ఆకర్షనీయంగా సాగాయి. ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ కె. వి. సత్యనారాయణ, ట్రెజరర్ కె. వేంకటేశ్వరస్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి మరియు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎ. గోపిచంద్, ఏఐ అండ్ ఎమ్ ఎల్ విభాగాధిపతి డా. బొమ్మ రామ కృష్ణ, సి ఎస్ సి (బి.ఎస్) విభాగాధిపతి డా. టి. మురళి మోహన్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణాన్ని సృష్టిం చారు. ఈ కార్యక్రమం ముగ్గులు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

# బోల్తా కొడుతున్న రేవంత్ సర్కార్

- కాంగ్రెస్ పార్టీని అణగదొక్కిన జర్నలిస్ట్ సంఘాలకే రెడ్ కార్పెట్
- తెలంగాణలో జర్నలిస్టు సంఘాలు చాలా ఉన్న పిలిచింది మూడు సంఘాలు ఎందుకో.?
- గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ సంఘాలని నమ్ముకొని ప్రభుత్వాన్ని కోల్పోయింది, తాజాగా రేవంత్ సర్కార్ అదే దారిలో
- మీ ఎవరికీ బానిసలం కాదు. గులాంగిరీ చేయమని చెపుతున్న తెలంగాణా రాష్ట్ర జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (టి.ఎస్.జేఏసీ)
- అన్ని సంఘాలని పిలవాలన్న అవగాహనాలేని ఐ డ పి.ఆర్ శాఖ





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గత ప్రభుత్వంలో అక్కడేషన్ కార్డు జారీలో భారీగా అవకతవకలు జరగడానికి అప్పటి ప్రభుత్వానికి ('సంకలు నాకారు అంటే బాగుండదు' అని) ఊడిగం చేసిన జర్నలిస్టు సంఘాలే అన్న విషయం అందరికీ తెలుసు. అధికారం ఎక్కడుంటే అక్కడనే ఆ సంఘాలు తొత్తులుగా వ్యవహరిస్తూ వాళ్ళ స్వలాభం కోసం పాటుపడడం గత 3 దశాబ్దాలుగా సర్వసాధారణాంగా జరుగుతున్న ప్రక్రియ. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అక్రిడేషన్ కార్డుల వ్యవహారం నడుస్తున్న సమయంలో ప్రభుత్వం జేఏసీగా ఉన్న అన్ని సంఘాలను పిలవకుండా కేవలం మూడు సంఘాలను పిలిచి మాట్లాడడంపై జర్నలిస్టు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సంఘాలని ఏ ప్రతిపాదికన సమాచార శాఖ పిలిచిందో వాళ్లకే తెలియాలి. ప్రభుత్వానికి తొత్తుగా ఉన్నందుకు పిలిచారా.? లేక గత ప్రభుత్వాన్ని మోసం చేసినందుకు పిలిచారా.? సభ్యులు ఎక్కువగా ఉన్నారని పిలిచారా.? లేక 'ఊసరవెల్లి'లా రంగులు మార్చే యూనియన్లు ఉన్నాయని పిలిచారా.? మరి సమాచార శాఖకి తెలియాలి. గత కెసిఆర్ ప్రభుత్వ వ్యతిరేకాలను ఎండగట్టి జైలు పాలైన అనేకమంది జర్నలిస్టులను యూనియన్లను పక్కన పెట్టేసి 'అప్పుడు జోల పాట పాడిన యూనియన్ల'ను రేవంత్ సర్కార్ దగ్గర తీయడం ఏమిటో.? అని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్లు బైస సంగీత,మమత అన్నారు.

### నియంతను ఎదిరించి జైళ్ళకు వెళ్ళిన జర్నలిస్టుల పరిస్థితి ఏమిటి.?

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే.. గత ప్రభుత్వం హయంలో జైలుకు వెళ్లిన పాత్రికేయులకు ఏదో ఒరుగుతుందని అందరూ భావించారు. అది జరగలేదు సరి కదా నియంత పాలనలో గుడ్డలు ఉతికిన వారికే రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇచ్చారు. తప్పులు సరిదిద్దుకో రేవంత్ రెడ్డి సార్.

### ప్రెస్ అకాడమీ చైర్మన్ పూర్తిగా విఫలం..

ఇదో పెద్ద దౌర్భాగ్యం. ప్రెస్ అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటినుండి నేటి వరకు ఆయన జర్నలిస్టులకు చేసింది పూర్తిగా శూన్యం. మంచి చేయడం దేవుడెరుగు. చెడు చేయడమే ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయన పార్టీ పత్రిక కోసం ఎంతకైనా దిగజారుతాడుఅబశ్రీశ్రీ. కొన్ని యూనియన్లనే ఆయన దత్తత తీసుకున్నట్టుగా వాటిని అన్నిటికీ ముందుకు పెట్టడం విడ్డూరంగా మారింది. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఆ యూనియన్లను వ్యతిరేకించిన శ్రీనివాస్ రెడ్డి ఈరోజు వాటిని సంకలు పెట్టుకొని తిరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. కనీస జర్నలిస్టు విలువలు కూడా తెలియని ఈయన ఈరోజు ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఉండడం తెలంగాణ జర్నలిస్టుల దౌర్భాగ్యంగానే చెప్పుకోవచ్చు. ఒక్క జీవోని కూడా సక్రమంగా రిలీజ్ చేయించలేని ప్రెస్ అకాడమీ చైర్మన్ ఉండి కూడా ఎలాంటి ఉపయోగం లేదు. ఇక జర్నలిస్టుల సాధకబాధలు కష్టాలు ఆయనకు పట్టే ఆయన సంబంధించిన పత్రికలకు ఎన్ పానెల్ చేసుకోవడం స్వలాభం కోసం యాడ్స్ వేయించుకోవడం తప్ప చిన్న పత్రికల బాగుకోసం ఒక్కరోజు కూడా ఆయన పాటుపడ్డ దాఖలాలు లేవు. ఇలాంటి అనర్హుడిని ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నిలబెట్టిన రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై

# మీడియా కథనాలు

- తీవ్రంగా స్పందించిన జగ్గారెడ్డి




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై ఇటీవల మీడియాలో వచ్చిన కథనాలపై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై వచ్చిన నిరాధార కథనాలను ఆయన తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఎదుటి వ్యక్తిపై బురద జల్లే ఇలాంటి సంప్రదాయం ఏమాత్రం మంచిది కాదని ఆయన అన్నారు. ఎవరైనా దురుద్దేశపూర్వకంగా అలాంటి వార్తలు రాయాలని ప్రోత్సహించినా అది సరికాదని అన్నారు. మంత్రిపై అలాంటి రాతలకు ఎవరైనా ప్రోత్సహిస్తే అది చాలా పెద్ద తప్పు అవుతుందని అన్నారు. ఉద్దేశపూర్వకంగా కథనం రాసిన వారితో పాటు ప్రేరేపించిన వారిది కూడా తప్పే అన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంచలంచెలుగా ఎదిగిన నాయకుడని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన ఒక చరిత్ర అని పేర్కొన్నారు. ఒక ఆడ, మగ మాట్లాడితే పెడార్థాలు తీస్తారా అంటూ ఆయన దుమ్మెత్తి పోశారు. పనిగట్టుకుని బురద జల్లడానికి ఇదేమైనా ప్రజా సమస్యనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఇలాంటి వార్తలు రాయడానికి బదులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను బయటకు తీసుకు రావాలని సూచించారు. చేతిలో కలం ఉందని ఇష్టారీతిన రాతలు రాస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అప్పులు చేసి ప్రజలకు సేవ చేసే మమ్మల్ని బద్నాం చేయాలని చూస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జగ్గారెడ్డి తీవ్ర పదజాలం ఉపయోగించారు.

# తెలంగాణ ఆర్టీసీ ఇలా..
# ఏపీఎస్ఆర్టీసీ అలా..

- సంక్రాంతికి జేబుకు చిల్లు తప్పదా.?
- ప్రయాణికులకు ఇబ్బందులు తప్పవా.?
- హైదరాబాద్ నుండీ ఏపీ కి వెళ్లే ప్రయాణికులకు పరిస్కారం లేదంటారా.?
- మిడిల్ క్లాస్ కుటుంబాలకు ఆశ నిరాశనే.?
- పైసా పైసా కూడబెట్టి ఊరికి పోయేలోపే జేబులు చిల్లేనా.?







**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** సంక్రాంతి పండుగ రద్దీ నేపథ్యంలో ఏపీఎస్ఆర్టీసీ, టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాయి. ఏపీఎస్ఆర్టీసీ 8 వేల ప్రత్యేక బస్సులు నడపనుండగా తెలంగాణ ఆర్టీసీ 6 వేలకుపైగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే ప్రత్యేక బస్సులలో సాధారణ ఛార్జీలే వసూలు చేస్తామని ఏపీఎస్ఆర్టీసీ ప్రకటించగా 50 శాతం అదనపు ఛార్జీలు ఉంటాయని టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది. అయితే పండుగకు ముందు రోజులలో హైదరాబాద్ నుంచి కేవలం 240 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసిన ఏపీఎస్ఆర్టీసీ తిరుగు ప్రయాణానికి మాత్రం 1800 బస్సులు ఏర్పాటు చేసింది. టీజీఎస్ఆర్టీసీ అదనపు ఛార్జీల నేపథ్యంలో పండుగకు ముందు హైదరాబాద్ నుంచి ఏపీఎస్ఆర్టీసీ మరిన్ని ప్రత్యేక బస్సులు నడిపించాలని ప్రయాణికులు కోరుతున్నారు. పెద్ద పండుగ వచ్చేసింది. సంక్రాంతి పండుగను కుటుంబసభ్యుల మధ్యన ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకునేందుకు నగరవాసులు సిద్ధమవుతున్నారు. పట్టణం మొత్తం పల్లె వైపు అడుగులు వేస్తోంది. రోజూ ఉరుకుల పరుగుల జీవితం, మెట్రో ప్రయాణాలకు అలవాటు పడిన సిటీ వాసి కొన్నిరోజులు పల్లెలో పిండి వంటలు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, కోడిపందేల మధ్య ఛిల్ అయ్యేందుకు సిద్ధమైపోయాడు.

### సంక్రాంతికి హైదరాబాద్ సగం ఖాళీ..

ఇక సంక్రాంతి వచ్చిందంటే హైదరాబాద్ మహానగరం దాదాపు సగం ఖాళీ అయ్యే పరిస్థితి. పొట్టచేతపట్టుకుని ఉపాధి కోసం భాగ్యనగరానికి వచ్చిన జనం, పెద్దపండుగ కోసం సొంతూర్లకు బయల్దేరుతుంటారు. ఇలా వెళ్లేవారితో బస్టాండులు, రైల్వేస్టేషన్లు కిటకిటలాడుతుంటాయి. ఇక సంక్రాంతికి ఊరెళ్లేవారి కోసం ఆర్టీసీలు ప్రత్యేక బస్ సర్వీసులు ఏర్పాటు చేస్తుంటాయి. ప్రత్యేక రైలు సర్వీసులు నడుస్తున్నప్పటికీ కూడా సీట్లు దొరకని పరిస్థితి. ఈ నేపథ్యంలో ఇటు తెలంగాణ ఆర్టీసీ, అటు ఏపీఎస్ ఆర్టీసీ కూడా ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేస్తూ ఉంటాయి. సంక్రాంతి పండుగకు హైదరాబాద్ నుంచి విజయవాడ మీదుగా కోస్తా జిల్లాలకు ఎక్కువ మంది వెళుతుంటారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ విజయవాడ మధ్య ఎక్కువగా ప్రత్యేక బస్ సర్వీసులు నడిపిస్తూ ఉంటారు. అయితే ఈసారి మాత్రం ప్రత్యేక బస్సులు సగటు మధ్య తరగతి జీవికి షాకివ్వనున్నాయి. సంక్రాంతి రద్దీ నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ప్రకటించింది. మొత్తం 6,431 ప్రత్యేక బస్సులు నడపనున్నట్టు తెలిపింది. సంక్రాంతి పండుగకు ముందు రోజులతోపాటుగా.. తిరుగు ప్రయాణానికి కూడా టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. జనవరి 9వ తేదీ నుంచి 10, 12, 13వ తేదీలలో అలాగే తిరుగు ప్రయాణం కోసం జనవరి 18, 19 తేదీల్లో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఈ ప్రత్యేక బస్సులను ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండులతో పాటుగా ఆరాంఘర్, ఎల్బీనగర్, ఉప్పల్ క్రాస్ రోడ్, కేపీహెచ్బీ, గచ్చిబౌలి, బోయిన్పల్లి నుంచి నడపనున్నారు. అయితే ఈ ప్రత్యేక బస్సులలో 50 శాతం అదనపు ఛార్జీలను వసూలు చేయనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది. రెగ్యులర్ సర్వీసులలో సాధారణ ఛార్జీలే ఉంటాయని తెలిపింది. మరోవైపు సంక్రాంతి పండుగకు ఏపీఎస్ఆర్టీసీ కూడా ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసింది. సాధారణ సర్వీసులకు అదనంగా 8432 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ ప్రకటించింది. అయితే ప్రత్యేక బస్సులలో 71 శాతం రాష్ట్రంలోనే నడిపించనుంది. ఆరు వేల బస్సులను రాష్ట్రంలోనే నడపాలని ఏపీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. హైదరబాద్, బెంగళూరు, చెన్నై వంటి ప్రాంతాలకు 2432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిన ఏపీఎస్ఆర్టీసీ.. పండుగ ముందు రోజుల కంటే తిరుగు ప్రయాణాలకే ఎక్కువ బస్సు సర్వీసులను కేటాయించింది. సంక్రాంతి పండగకు ముందు ఏపీఎస్ఆర్టీసీ 3857 ప్రత్యేక బస్సులు నడపనుంది. ఇందులో 3500 బస్సులు ఏపీలోనే రాకపోకలు సాగిస్తాయి. ఇతర ప్రాంతాలకు కేవలం 357 ప్రత్యేక బస్సులను కేటాయించగా.. అందులో హైదరాబాద్కు కేటాయించిన ప్రత్యేక బస్సులు కేవలం 240. బెంగళూరుకు 102, చెన్నైకు 15 బస్సు సర్వీసులు నడిపించనున్నారు. అయితే తిరుగు ప్రయాణానికి మాత్రం ఏపీఎస్ఆర్టీసీ పెద్ద సంఖ్యలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. తిరుగు ప్రయాణం కోసం 4 వేల 575 ప్రత్యేక బస్సులు నడపనుండగా.. ఇందులో హైదరాబాద్ నగరానికి మాత్రమే 1800 ప్రత్యేక బస్సులు కేటాయించడం విశేషం. బెంగళూరుకు 200, చెన్నై వెళ్లడానికి 75 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో రాకపోకలు సాగించేందుకు 2500 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. మరోవైపు ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులలో సాధారణ ఛార్జీలే వసూలు చేయనుంది. రెగ్యులర్ బస్ సర్వీసుల మాదిరిగానే ఛార్జీలు ఉంటాయని ఏపీఎస్ఆర్టీసీ ప్రకటించింది. ఇటు తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులలో 50 శాతం అదనంగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పండుగకు ఊరెళ్లాలని అనుకునే వారు ఏపీఎస్ఆర్టీసీ బస్సులకు వెళ్లామంటే హైదరాబాద్ నుంచి కేవలం 240 ప్రత్యేక బస్సులు మాత్రమే ఏర్పాటు చేశారు. తిరుగు ప్రయాణానికి మాత్రం 1800 ప్రత్యేక బస్సులు కేటాయించారు. ఈ నేపథ్యంలో ఏపీఎస్ఆర్టీసీ అధికారులు సంక్రాంతి పండుగకు ముందు హైదరాబాద్ నుంచి మరిన్ని ప్రత్యేక బస్సులు నడిపించాలని ప్రయాణికులు కోరుతున్నారు. టీజీఎస్ఆర్టీసీలో అదనపు ఛార్జీలు, ప్రైవేట్ ట్రావెల్స్ ఛార్జీల మోత, ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సుల సంఖ్య తక్కువగా ఉన్న నేపథ్యంలో హైదరాబాద్ నుంచి సొంతూర్లకు వెళ్లేవారికి ఈ సంక్రాంతికి జేబుకు ఛిల్లు ఖాయమని నెటిజనం అభిప్రాయపడుతున్నారు

# సీఎం చంద్రబాబును కలిసిన
# ప్రకృతి వైద్య నిపుణుడు మంతెన

- ఏపీ ప్రభుత్వ ప్రకృతి వైద్య సలహాదారుగా మంతెన సత్యనారాయణ రాజు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకృతి వైద్య సలహాదారుగా ఇటీవల నియమితులైన ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు శనివారం నాడు సతీసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిసిన ఆయన, తనకు సలహాదారుగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంతెన సత్యనారాయణ రాజుకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతి వైద్య రంగంలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజుకున్న అనుభవాన్ని వినియోగించుకోవాలని భావించిన ప్రభుత్వం, ఆయన్ను రాష్ట్ర ప్రభుత్వానికి ప్రకృతి వైద్య సలహాదారుగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ డిసెంబర్ 29న అధికారికంగా ఉత్తర్వులు (జీవో) జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, డాక్టర్ రాజు రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. రాష్ట్రంలో యోగా, ప్రకృతి వైద్యానికి సంబంధించిన విధానాలపై ప్రభుత్వానికి డాక్టర్ రాజు సలహాలు, సూచనలు అందించనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రకృతి సిద్ధమైన ఆహారపు అలవాట్లు, ఆరోగ్యకరమైన జీవనశైలిపై విస్తృతంగా ప్రచారం చేస్తూ మంతెన సత్యనారాయణ రాజు విశేష ప్రజాదరణ పొందారు. ఆయన అమరావతి సమీపంలో 'మంతెన ఆరోగ్యాలయం' పేరుతో ప్రకృతి చికిత్సాలయం, పరిశోధన కేంద్రాన్ని కూడా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

## ఆందోళనకారులకు స్ట్రాంగ్ వార్నింగ్

# ఇచ్చిన ఇరాన్ ప్రభుత్వం

- మరణశిక్ష తప్పదని ప్రభుత్వ హెచ్చరిక




**టెహ్రాన్ (ప్రశ్న న్యూస్)** ఆర్థిక సంక్షోభంతో అట్టుడుకుతున్న ఇరాన్‌లో నిరసనలు మరింత తీవ్ర రూపం దాల్చాయి. గత రెండు వారాలుగా దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలను అణచివేసేందుకు ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. నిరసనల్లో పాల్గొన్న వారికి మరణశిక్ష తప్పదని తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఆందోళనకారులను దేశ శత్రువులుగా పరిగణిస్తామని, వారిపై దేశద్రోహం, అభద్రత సృష్టించడం వంటి అభియోగాల కింద మరణశిక్ష విధిస్తామని ఇరాన్ అటార్నీ జనరల్ మొహ్మద్ మోవాహెది ఆజాద్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి దయ చూపబోమని ఆయన తేల్చిచెప్పారు. ఈ అణచివేత చర్యలకు సుప్రీం లీడర్ కూడా మద్దతు పలికారు. నిత్యావసరాల ధరల పెరుగుదల, కరెన్సీ విలువ పతనం కావడంతో ఇరాన్ ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. భద్రతా బలగాల చర్యల కారణంగా ఇప్పటివరకు కనీసం 72 మంది మరణించారని, 2,300 మందికి పైగా అరెస్టయ్యారని మానవ హక్కుల సంస్థలు చెబుతున్నాయి. అయితే మృతుల సంఖ్య 200 దాటవచ్చని అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ప్రభుత్వం ఇంటర్నెట్, టెలిఫోన్ సేవలను నిలిపివేయడంతో వాస్తవ పరిస్థితులు బయటకు తెలియడం లేదు. మరోవైపు, ఇరాన్ ప్రభుత్వ వైఖరిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. శాంతియుత నిరసనకారులపై హింసకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. "అధ్యక్షుడితో (ట్రంప్ తో) ఆటలాడొద్దు" అంటూ అమెరికా విదేశాంగ శాఖ కూడా ఇరాన్ కు గట్టి వార్నింగ్ ఇచ్చింది. ప్రజాగ్రహం పెరుగుతుండగా, ప్రభుత్వం అణచివేతను తీవ్రతరం చేయడంతో ఇరాన్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588